నేటి కందం- నేటికి అందం

ఘనమగు "ఇస్రో" విజయ
మ్మును బొందెను బాహుబలిని పూని ప్రయోగిం
చిన సంస్థగ ..బ్లూబర్డును
గొనిపోవగ ..దేశజులకు కూరిమి నిడగన్ !!

(బాహుబలి రాకెట్ ను ప్రయోగించి బ్లూబర్డ్ ను నింగిలోకి తీసుకొని వెళ్ళి వాణిజ్యపరంగా సొమ్ము సంపాదించి" ఇస్రో" సంస్థ ఈరోజు విజయం సాధించింది.)

-రాధశ్రీ
సెల్:9494481210




# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com


అధికార విపక్షాలు
అంతా గరం భిన్న గళం
తేగలరా తిట్టుకుంటూ
తెలంగాణ వాటా జలం
ద్రోహులెవరో తేల్చుకునే
దేవులాట నేడెందుకు
స్వంత రాష్ట్ర న్యాయానికి
సమిష్టిగా సాగేందుకు

చురక


-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ శుక్రవారం 26-12-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:114 పేజీలు:6 వెల: రూ.1/-

# ఒడిశా-చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఎన్‌కౌంటర్

## -మృతుల్లో మావోయిస్టు కీలక నేత గణేశ్ ఉయికే..!




చత్తీస్‌గఢ్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); ఒడిశా ? చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో గురువారం ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్ లో మరణించిన ఐదుగురు నక్సలైట్‌లలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికే మరణించారు. ఈ విషయాన్ని ఒడిశా పోలీసులు స్పష్టంచేశారు. గణేశ్ ఉయికే గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో పనిచేశారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన.. మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషిచేశారు. ఆయన తలపై రూ.1.1 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు రివార్డు ఉందని పోలీసులు వెల్లడించారు.ఒడిశా రాష్ట్రంలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోగల కంధమాల్ జిల్లా బెల్ఘర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మా అటవీ ప్రాంతంలో ఇవాళ ఉదయం మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించగా.. వారిలో కీలక నేత గణేశ్ ఉయికే కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారం మేరకు కోటగడ్‌లో స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ గాలింపు చర్యలు చేపట్టిందని పోలీసులు తెలిపారు. మొత్తం 23 టీమ్‌లు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని, అందులో 20 స్పెషల్ ఆపరేషన్ టీమ్స్, రెండు సీఆర్‌పీఎఫ్ టీమ్స్, ఒక బీఎస్‌ఎఫ్ టీమ్ ఉన్నాయని చెప్పారు.ఈ కూంబింగ్ ఆపరేషన్ సందర్భంగా ఎదురుపడిన మావోయిస్టులతో ఎదురుకాల్పులు జరిగాయని భద్రతా బలగాలు వెల్లడించాయి. కాల్పుల్లో మొత్తం ఐదుగురు మావోయిస్టులు మృతిచెందగా.. వారిలో గణేశ్ ఉయికే తోపాటు రాయగఢ్ ఏరియా కమిటీ సభ్యుడు బారి అలియాస్ రాకేష్, మరో మావోయిస్ట్ అమృత్‌గా గుర్తించారు. మిగతా ఇద్దరిని గుర్తించాల్సి ఉందన్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టుల నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గణేశ్ ఉయికే తలపై రూ.1.1 కోట్ల రివార్డు ఉండగా.. బారి తలపై రూ.22 లక్షలు, అమృత్ తలపై రూ.1.65 లక్షల రివార్డు ఉందని పేర్కొన్నారు. గణేశ్ ఉయికే నల్లగొండ జిల్లా పుల్లెంలకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

# గంజాయి పెడ్లర్ల అరెస్ట్.. భారీగా గంజాయి స్వాధీనం

హైదరాబాద్ (బోడుప్పల్) డిసెంబర్ 25(ఎక్స్ ప్రెస్ న్యూస్ ); మేడిపల్లి పోలీసులతో కలిసి ఈగల్ టీమ్ సిబ్బంది మేడిపల్లిలో గంజాయి పెడ్లర్లపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పృథ్వీరాజ్, రాహుల్, అక్రం, షఫీలను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు పృథ్వీరాజ్ హైదరాబాద్ చెంగిచెర్లకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కొవిడ్ తర్వాత ఉపాధి కోల్పోయిన ఇతను ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. ఇక నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు డిసెంబర్ 31 వరకూ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. తొలి రోజే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మంది పట్టుబడ్డారు. నిబంధనలు ఉల్లంఘించి 304 వాహనాలను సీజ్ చేశారు.

# కర్నాటకలో ఘోర ప్రమాదం

# బస్సును లారీ ఢీ కొట్టడంతో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనం





హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహాళ్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళున్న బస్సను లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.48వ జాతీయ రహదారిపై బెంగళూరు వెళ్తున్న లారీ డివైడర్‌ను ఢీకొని అవతలివైపు ఎదురుగా వస్తున్న ప్రైవేటు స్లీపర్ కోచ్ బస్సును ఢీకొట్టింది. డీజిల్ ట్యాంక్ లీకవడంతో బస్సుకు వెంటనే మంటలంటుకున్నాయి. చూస్తుండగానే బస్సు మంటల్లో కాలిపోయింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథే..సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 25:బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రాదని జోస్యం చెప్పారు. తాను రానివ్వబోనని కొండగల్ నియోజకవర్గం సాక్షిగా ఆయన శపథం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూడింతి రెండొంతుల సీట్లు గెలుచుకుని మరోసారి అధికారాన్ని చేపడతామని సీఎం రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. 2029 ఎన్నికల్లో మొత్తం 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే.. కాంగ్రెస్ పార్టీ 80 స్థానాలను గెలుచుకుంటుందని చెప్పారు.

# ఆల్ ఇండియా లాయర్స్ క్రికెట్ టోర్నమెంట్

# తెలంగాణ హైకోర్ట్ లాయర్స్ జట్టు విజయం

## -మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఒవైస్




హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కొచ్చిన్‌లో జరిగిన 28 వ ఆల్ ఇండియా లాయర్స్ క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ హైకోర్ట్ లాయర్స్ జట్టు విజయం సాదించింది.తెలంగాణ హైకోర్ట్ లాయర్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 230 (ఉన్నమ్ కృష్ణ 21, ఒవైస్ 61 బంతుల్లో 92 114,26, మనోజ్ 32 బంతుల్లో 54, 24,36, రాహుల్ తపాడియా 8 బంతుల్లో 44, 24,66) ఓడిసా 20 ఓవర్లలో 7 వికెట్లకు 173తో ఓడిపోయింది (లలిత్ 59, సిద్ధాంత్ 51, సాయిచంద్ 2/14, షాహిద్ హసన్ 2/34, రాజ్‌గోపాల్ రెడ్డి 2/29) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఒవైస్ నిలిచారు.

# సంగారెడ్డి చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని పలు చర్చ్ లలో నిర్వహించిన వేడుకల్లో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మొదటగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఆసుపత్రి సిబ్బంది, పేషంట్ల సమక్షం లో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంగారెడ్డి లోని మెథడిస్ట్ చర్చ్, సి ఎస్ ఐ చర్చ్, రాక్ చర్చ్, హోసన్ చర్చ్, సౌందర్య సీయోను చర్చ్ లలో జరిగిన క్రిస్మన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చర్చి లలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మత పెద్దలు, పాస్టర్ లతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. .చర్చి పెద్దలు నిర్మలా జగ్గారెడ్డిని సన్మానించారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సౌహార్ద్రతకు ప్రతీక అయిన క్రిస్మస్ పండుగను ప్రతి ఒక్కరూ ఐక్యతతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ జార్జ్ , క్రిస్టియన్ కోఆర్డినేటర్ మధు, నాయకులు కూన సంతోష్, చర్చి ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహా ఆవిష్కరణ

## -అటల్ జీ దూరదృష్టిగల నాయకత్వం, సుస్థిర పరిపాలన వారసత్వం తరతరాలుగా దేశ ప్రజలకు స్ఫూర్తి

## – బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని 'అటల్ స్మృతి వర్ష్' సందర్భంగా, ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ ఈ కార్యక్రమానికి త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి , బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు , పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మాట్లాడుతూదేశానికి అటల్ జీ అందించిన అపూర్వ సేవలు, ఆయన దూరదృష్టిగల నాయకత్వం, సుస్థిర పరిపాలనతో పాటు ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయన నెలకొల్పిన చిరస్థాయి వారసత్వం తరతరాలుగా దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు.. అటల్ బిహారీ వాజ్‌పేయి జీ జయంతిని పురస్కరించుకొని, అటల్ స్మృతి వర్ష్ సందర్భంగా ఎల్‌బీ నగర్‌లో అటల్ జీ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉంది.ఈ విగ్రహా ఆవిష్కరణకు సహకరించిన విగ్రహదాతలకు, కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ రోజు దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జీ జయంతిని 'గుడ్ గవర్నెన్స్ డే'గా జరుపు కుంటున్నాం. సుపరిపాలనకు అటల్ జీ జీవితం నిలువెత్తు నిదర్శనం.1980లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించినప్పుడు, పార్టీకి తొలి జాతీయ అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువమోర్చా అధ్యక్షుడిగా గౌరవనీయులు ఇంద్రసేనా రెడ్డి సేవలందించారు.ఆ రోజుల్లో నేను కూడా యువమోర్చాలో కార్యదర్శిగా పనిచేశాను. అటల్ బిహారీ వాజ్‌పేయి గారితో కలిసి పనిచేసే అవకాశం దక్కడం ఒక అదృష్టం. అలాగే, నేడు ఆయనను స్మరించుకోవడం మరో అదృష్టంగా భావిస్తున్నాను.

విలువలతో కూడిన రాజకీయాలకు అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రతీక. రాజకీయాల్లో విమర్శలు ఎంత కఠినంగా చేసినా, వ్యక్తిగతంగా ఎవరినీ అవమానించని గొప్ప సంస్కృతి ఆయనలో కనిపించేది.

# మానసిక వికలాంగురాలిపై అత్యాచారం

మహబూబ్ నగర్: డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );మహబూబ్ నగర్ జిల్లా భూత్‌పూర్ మండలంలోని ఓ గ్రామంలో మానసిక వికలాంగురాలిపై అత్యాచారం జరిగింది. కొన్ని నెలలుగా మానసిక వికలాంగురాలైన యువతిపై ఓ యువకుడు పలుమార్లు అత్యాచారం చేశాడు. కోతి కరవడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి బాధితురాలును కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. వైద్యులు అనుమానంతో పరీక్షలు చేయడంతో ఐదు నెలల గర్భవతి అని నిర్ధారణ అయ్యింది. అదే గ్రామానికి చెందిన పరమేష్ అనే వ్యక్తి బెదిరించి తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని బాదితురాలు తెలిపింది. పరమేశ్‌తో పాటు మరో వ్యక్తి కూడా ఉన్నట్లు గ్రామస్థుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా గర్భం తీయించడానికి తొమ్మిది లక్షల రూపాయల బేరం కుదిరినట్లుగా సమాచారం. గతంలో మహబూబ్ నగర్ జిల్లాలోని ఓ గ్రామంలో దళిత యువతిపై హత్యాచారం మరవక ముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది






# బాలికను అత్యాచారం చేసి అనంతరం హత్య..

## -గ్రామస్థులు నిందితుడి ఇంటిని ధ్వంసం .. పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి రాస్తారోకో..

భువనేశ్వర్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బాలికను గ్రామ శివారులో తీసుకెళ్లి అత్యాచారం చేసి అనంతరం హత్య చేశారు. ఈ సంఘటన ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చాంద్ బలి ప్రాంతంలో ఓ గ్రామంలో మంగళవారం బాలిక స్కూల్‌కు వెళ్లి ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు గ్రామంలో వెతికారు. ఎక్కడా పాప కనిపించలేదు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. బుధవారం తెల్లవారుజామున గ్రామ శివారులోని ఓ తోటలో బాలిక మృతదేహం కనిపించడంతో గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భద్రక్ ఎస్‌పి మనోజ్ కుమార్ రౌత్, ఎఎస్‌పి అరూప్ అభిషేక్ బెహరాలు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ ప్రారంభించారు. ప్రధాని నిందితుడిని జగత్సింగ్‌పూర్‌లో పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. దీంతో గ్రామస్థులు నిందితుడి ఇంటిని ధ్వంసం చేశారు. పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పుట్ పాత్‌లు ఆక్రమించుకొని వ్యాపారం..

# చూడనట్లు చోద్యం చూస్తున్న జిహెచ్‌ఎంసి ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); నగరానికి బొడ్డున ఉన్న కాచిగూడ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్లే దారిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న చిన్న చిన్న డబ్బాలు వాటి వైపు జిహెచ్‌ఎంసి, టాపిక్ పోలీసులు కన్నెత్తి చూడక పోవడం తో వ్యాపారుల వల్ల రోడ్ల పైన నడుస్తున్న ప్రయాణికులు టెర్మినల్ లోకి వెళ్లాలంటే తల ప్రాణం తోకకు వస్తుంది.ఒకవైపు అదే రోడ్డులో ఆటోలు ఆగి ఉండటం వార్తికి తోడూ బస్సులు రాకపోకలు సాగడం మూలంగా ప్రయాణికులు రైలు దిగి బస్ టర్మిల్లోకి వెళ్లాలన్న రోడ్డు పైకి రావాలన్న అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది అని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిన్న డబ్బాలని డబ్బాలలో చాయి తో, పాటు గుట్కాలు కూడా అమ్ము తున్నట్లు విస్వసనీయ సమాచా రం. ఇంత తతంగం జరుగుతున్న కనీసం టాపిక్ పోలీసులు గాని స్థానిక పోలీసులు గాని ఇటు ఆర్టిసి అధికారులు కానీ వారిపై చర్యలు తీసుకోకపోవడం లేదని విమర్శ లువిన వస్తున్నాయి. ట్రాఫిక్ పోలీసులు చిన్నచిన్న కేసులతో సరిపె డు తున్నట్లు సమాచారం.

# దేశానికి ఆర్థిక స్థిరత్వాన్ని ఇచ్చిన ఘనుడు మన్మోహన్ సింగ్ !

## (26 డిసెంబర్ మాజీ ప్రధాని "మన్మోహన్ సింగ్ వర్ధంతి" సందర్భంగా అక్షర నివాళిగా)

భారత మాజీ ప్రధాని, ఆచార్యులు, బ్యూరోక్రాట్, అకడమిషియన్, ఆర్థికశాస్త్రవేత్త, రాజనీతిజ్ఞుడు, నిస్వార్థ సేవకుడు, నిరాడంబరతకు నిలుటద్దం, నేల మీద మాత్రమే నడవడం తెలిసిన మహా మేధావి మన్మోహన్ సింగ్ తన 92వ ఏట తుది శ్వాస విడిచారు. పార్టీ ఏదైనా తన పదవిని ఒక మహత్తర బాధ్యతగా భావించి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన నిరాడంబర బుద్ధి జీవి మన మన్మోహన్. ఆర్థిక నిపుణులు సహితం తన ఆర్థికశాస్త్ర పరిజ్ఞానానికి తల వంచి "సింగ్ ఈజ్ కింగ్" అని కొనియాడడం చూసాం. ప్రతిపక్ష నాయకులు సహితం మన్మోహన్ సింగ్‌ను వ్యక్తిగతంగా విమర్శించడానికి వెనకడుగు వేసిన సందర్భాలు ఎన్నో. అందరి బంధువుగా, అతి సామాన్య జీవితాన్ని గడిపి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిరూపించుకున్న యోధుడు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ నిలబడిని మన్మోహన్ సింగ్ రాజ్యసభకు పలు మార్లు ఎన్నికై 33 ఏండ్ల పాటు ఎంపీగా, మంత్రిగా, ప్రధానిగా విశేష సేవలు అందించారు. అవస్థల విష వలయంలో చిక్కిన భారత ఆర్థిక వ్యవస్థను పలు ఆర్థిక సంస్కరణలతో గాడిలో పెట్టిన మహా మేధావి. 2004 , 2014 మధ్య కాలంలో రెండు పర్యాయాలు యూపిఏ నేతృత్వంలో ఏర్పడిన ప్రభుత్వానికి ప్రధానమంత్రిగా అమూల్య సేవలు అందించారు. రెండవ దఫా ప్రధానిగా ఉన్న సమయంలో పలు అవినీతి కుంభకోణాలు, ద్రవ్యోల్బణ సంక్షోభాలను ఎదుర్కొంటూ ప్రతిపక్ష నాయకుల చేత "బలహీన పిఎం" అని పిలిపించుకున్నారు.

భారత ఆర్థిక సరళీకరణ రూపశిల్పి:

జూన్ 1991లో పి వి నర్సింహారావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో సభ్యుడిగా చేరి అక్టోబర్ 1991 నుంచి ఐదు సార్లు అస్సాం(1991–2019), ఒక సారి రాజస్థాన్ నుంచి (2019–24) రాజ్యసభకు ఎన్నికైన మన్మోహన్ సింగ్ ఏప్రిల్ 2024లో తన ఎంపీ పదవిలో 33 ఏండ్ల పాటు ఉంటూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రిగా "భారత ఆర్థిక సరళీకరణ రూపశిల్పి"గా, రెండు పర్యాయాలు ప్రధాన మంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారు. భారతదేశ ఎదుగుదలను ఏ ప్రపంచ శక్తి ఆపలేదని, రాజకీయ నాయకులు ప్రజల మనోభావాలపై స్వారీ చేస్తున్నారని, దేశ చరిత్ర తనపై దయ తలిచిందని, నరేంద్ర మోదీ దేశ ప్రధాని కావడం దురదృష్టకరమని, డీమానిటైజేషన్‌తో పాటు జిఎస్టీ ఒక విఫల జంట ప్రయోగాలని వివిధ సందర్భాల్లో నిక్కచ్చిగా పేర్కొనడం తనలోని ధైర్యంతో పాటు స్పష్టమైన భావవ్యక్తీకరణకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

బాల్యం, విద్యాభ్యాసం, ఉన్నత అధికార బాధ్యతలు:

26 సెప్టెంబర్ 1932న గుర్ముఖ్ సింగ్–అమ్రిత్ కౌర్ దంపతులకు నేటి పాకిస్థాన్‌లోని గహ్ ప్రాంత సిక్కు కుటుంబంలో జన్మించి, 1947లో దేశ విభజన సమయంలో భారత్‌కు వచ్చి వారి కుటుంబం స్థిరపడింది. పాఠశాల విద్యను పెషావర్‌లో ప్రారంభించి, హాల్ద్వానీ ప్రాంతానికి వలస వచ్చి, అమృత్‌సర్ హిందూ కాలేజీ, పంజాబ్ యూనివర్సిటీల్లో గ్రాడ్యుయేషన్(1952), ఎకనమిక్స్‌లో పిజీ(1954) పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ(1957), సెయింట్ జాన్స్ కాలేజీల్లో ఉన్నత విద్యను కొనసాగించి, యూనివర్సిటీ ఆఫ్ ఆక్సఫర్డ్‌లో ఎకనమిక్స్‌లో పిహెచ్‌డి (1962) పూర్తి చేసారు. 1957–59లో పంజాబ్ యూనివర్సిటీలో సీనియర్ లెక్చరర్‌గా, 1959–63లో రీడర్‌గా, 1963–65లో ప్రొఫెసర్‌గా పని చేశారు. అనంతరం 1966–69లో ఐరాసలో ఉద్యోగిగా, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో ప్రొఫెసర్‌గా కూడా పని చేశారు. తర్వాత కామర్స్ అండ్ ఇండస్ట్రీ మినిస్ట్రీలో బ్యూరోక్రాట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, 1970–1980ల్లో భారత ప్రభుత్వంలో పలు బాధ్యతలు నిర్వహించి, 1972–76లో చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్‌గా, 1982–85లో ఆర్‌బిఐ గవర్నర్‌గా, 1985–87లో ప్లానింగ్ కమిషన్ హెడ్‌గా, 1990లో ప్రధాని చంద్రశేఖర్‌కు ఆర్థిక సలహాదారుగా, 1991లో స్వల్పకాలం యూజీసీ చైర్మన్‌గా విశేష సేవలు అందించారు.

ఉత్తమ రాజకీయ ప్రస్థానం:

1991లో భారత్ తీవ్రమైన ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న వేళ నాటి ప్రధాని పివి నరసింహారావు చొరవతో కాంగ్రెస్‌లో చేరి క్యాబినెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. భారతదేశ ఆర్థిక దుస్థితిని గాడిలో పెట్టడానికి ఆర్థిక సరళీకరణ, ప్రైవేటీకరణ, గ్లోబలైజేషన్‌లను ప్రవేశపెట్టి దేశాన్ని సంక్షోభంలోంచి కాపాడి బయటకు తీసుకువచ్చారు. 1996 ఎన్నికల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా (1998–2004 మధ్య) బాధ్యతలు నిర్వహించారు. 2004 ఎన్నికల్లో యూపిఏ (కాంగ్రెస్) నెగ్గడంతో సోనియాగాంధీ నిర్ణయంతో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. 2009 ఎన్నికల్లో కూడా యూపిఏ విజయం సాధించడం, మరో పర్యాయం పిఎంగా పదవిని చేపట్టారు. రెండవ పర్యాయం పిఎంగా పదవిలో ఉన్నపుడు కామన్‌వెల్త్ గేమ్స్ నిర్వహణ, బొగ్గు గనుల కేటాయింపు, 2జీ స్పెక్ట్రమ్ అలాట్‌మెంట్ అంశాల్లో జరిగిన భారీ కుంభకోణాల విమర్శల మాటల యుద్ధాలను ఎదుర్కొన్నారు. ఏప్రిల్ 2024లో రాజ్యసభ సభ్యత్వం ముగియడంతో రాజకీయాల నుంచి నిష్క్రమించారు.

దేశ, విదేశీ పత్రికలు కొనియాడిన రాజకీయాలే తెలియని ప్రధానమంత్రి:

"అసాధారణ గౌరవం, తేజస్సు కలిగిన నేత"గా పేరు తెచ్చుకోవడంతో పాటు "ప్రపంచ అగ్రనేతల్లో ఉన్నతుడు"గా కూడా విదేశీ పత్రికల్లో కొనియాడబడ్డారు. మారుతీ 800 కారు యజమానిగా అతి సాధారణ జీవితాన్ని గడిపిన దేశ ప్రధానిగా చరిత్రలో నిలిచి పోయారు. "ప్రతిపక్ష నాయకులు సహితం గౌరవించే అద్వితీయ నేత"గా కీర్తించబడి, "ముందు చూపు కలిగి నైతికతే ఆభరణంగా ధరించిన దార్శనికుడు"గా మెప్పు పొందిన మన్మోహనుడు, మనసున్న మానవత్వ రూపం. నేటి రాజకీయ నాయకులను ఆయన జీవితం ఓ పాఠంగా నిలుస్తుంది. ఫోర్బ్స్ జాబితాలో ప్రపంచ అత్యంత ప్రతిభగల నేతల్లో 18 స్థానాన్ని పొంది, "భారత్‌ను అగ్ర రాజ్యాల సరసన నిలిపిన యోధుడు"గా, "భారత్‌ను గట్టెక్కించిన మన్మోహన్"కు దేశం సదా రుణపడి ఉంటుంది.

ఆయన రాజకీయ రంగంలో ఏ పదవిని కోరుకోలేదు. అన్ని పదవులు ఆయన చెత్తకు చేరి మురికి పోయాయి. ఆయన మరణం భరతమాతకు తీరని నష్టం. ఆయన సామాన్యుల్లో అసమాన్యుడు, అలసట ఎరుగని నిరంతర శ్రామికుడు, దేశభక్తిని శ్వాసించిన సేవకుడు.

– ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఆర్థిక పెట్టుబడులు, వృద్ధికి భద్రత కీలక చోదక శక్తి: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: న్యూఢిల్లో నేడు జరిగిన ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) శతాబ్ది ఎండోమెంట్ ఉపన్యాసంలో భారత రాష్ట్ర పతి శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.

రాష్ట్రపతి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం దేశ ప్రజలకు భద్రత కల్పించడంలో, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ఐబీ అద్భుతమైన పాత్ర పోషిస్తుందని, ఇది గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.

'ప్రజలే లక్ష్యంగా జాతీయ భద్రత– వికసిత్ భారత్ నిర్మాణంలో సమాజ భాగస్వామ్యం' ' ఇతివృత్తంలో కొనసాగుతున్న ఈ ఉపన్యాసం.. మన దేశానికి తక్షణ, దీర్ఘకాలిక ప్రాముఖ్యత కలిగి ఉందని రాష్ట్రపతి అన్నారు. జాతీయ భద్రత అనేది కేవలం ప్రభుత్వ సంస్థల పని మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి బాధ్యత అనే అవగాహనను ఐబీతో సహా అన్ని సంస్థలు ప్రజల్లో కల్పించాలని ఆమె సూచించారు. అప్రమత్తత కలిగిన పౌరులు జాతీయ భద్రతలో నిమగ్నమైన ప్రభుత్వ సంస్థల ప్రయత్నాలకు గొప్ప మద్దతును అందించగలరని చెప్పారు. మన పౌరులు సమాజాలుగా సంఘటితమైనప్పుడు గొప్ప సమన్వయాన్ని సాధించగలరని, జాతీయ భద్రతకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వగలరని తెలిపారు. మన రాజ్యాంగం పౌరుల ప్రాథమిక విధులను వివరిస్తుంది. ఈ విధుల్లో చాలావరకు జాతీయ భద్రత విస్తృత పరిమాణాలకు సంబంధించినవే. విద్యార్థులు, ఉపాధ్యాయులు, మీడియా, నివాసితుల సంక్షేమ సంఘాలు, పౌర సమాజ సంస్థలు, ఇతర అనేక సమాజాలు ఈ విధులను చేయగలవు.

సమాజ భాగస్వామ్యం జాతీయ భద్రతను బలోపేతం చేస్తుందని రాష్ట్రపతి అన్నారు. భద్రతా సంక్షోభాలను నివారించడంలో అప్రమత్తత కలిగిన పౌరులు తమ సమాచారంతో బలగాలకు సహకరించిన అనేక ఉదాహరణలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలే లక్ష్యంగా పనిచేయడమే జాతీయ భద్రతకు విస్తృతమైన అర్థం, వ్యూహమని తెలిపారు. ప్రజలు తమ చుట్టూ జరుగుతున్న విషయాలను పట్టనట్టు ఉండకుండా.. తమ పరిసరాలు, బహిరంగ ప్రదేశాల్లో భద్రతా పరంగా అప్రమత్తంగా, క్రియాశీల భాగస్వాములుగా మారాలని అన్నారు. 'జన్ భాగిదారి' అనేది ప్రజా కేంద్రిత భద్రతకు కీలకమని రాష్ట్రపతి స్పష్టం చేశారు.

పౌర పోలీసు వ్యవస్థ, అంతర్గత భద్రత సంస్థలు ప్రజలకు సేవ చేయాలనే భావనతో పనిచేయాలని రాష్ట్రపతి అన్నారు. ఈ సేవా దృక్పథమే ప్రజల్లో భద్రతా సంస్థలపై విశ్వాసాన్ని పెంపొందిస్తుందని, సమాజ భాగస్వామ్యంతో కూడిన జాతీయ భద్రతా వ్యూహాన్ని అభివృద్ధి చేయడానికి ఈ నమ్మకం అత్యంత అవసరమని ఆమె చెప్పారు.

బహుముఖ భద్రతా సవాళ్లు, ముప్పులను భారత్ ఎదుర్కొంటోందని రాష్ట్రపతి అన్నారు. సరిహద్దు ప్రాంతాలలో ఉద్రిక్తతలు, ఉగ్రవాదం, తీవ్రరవాదం, తిరుగుబాట్లు, మతపరమైన తీవ్రవాదం భద్రతా ఆందోళన కలిగించే కీలక రంగాలుగా ఉన్నాయని చెప్పారు. ఇటీవలి సంవత్సరాల్లో సైబర్ నేరాలు తీవ్రమైన భద్రత ముప్పుగా ఎదిగాయని, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా భద్రత లోపిస్తే దాని ఆర్థిక ప్రభావం ఆ ప్రాంతాన్ని మించి ఉంటుందని పేర్కొన్నారు. ఆర్థిక పెట్టుబడి, వృద్ధికి భద్రత కీలకమైన చోదక శక్తుల్లో ఒకటని.. 'సమృద్ధ భారత్' నిర్మాణానికి 'సురక్షిత్ భారత్' అభివృద్ధి కీలకమని రాష్ట్రపతి తెలిపారు.

దేశంలో వామపక్ష తీవ్రవాదం దాదాపుగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. అంతర్గత భద్రత విభాగాలకు చెందిన బలగాలు, సంస్థలు చేపట్టిన తీవ్రమైన చర్యలే వామపక్ష తీవ్రవాదం అంతరించిపోవడానికి కీలక కారణమని ఆమె తెలిపారు. అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడానికి అనుసరించిన సమగ్ర విధానం వల్లే ఇది సాధ్యమైందని ఆమె అన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక వికాసాన్ని ప్రోత్సహించడం ద్వారా తీవ్రవాదులు, తిరుగుబాటు సంస్థలు ప్రజలను దోచుకోకుండా అడ్డుకోవడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ఆమె వివరించారు.

సమాచార ప్రపంచాన్ని సోషల్ మీడియా పూర్తిగా మార్చేసిందని రాష్ట్రపతి తెలిపారు. అయితే ఇందులో సృజనాత్మకత, విధ్వంసం.. రెండింటికీ అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజలను తప్పుడు సమాచారం నుంచి రక్షించడం ప్రస్తుతం పెద్ద సవాలుతో కూడిన పని అని, దీనిని నిరంతరం, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, సోషల్ మీడియాలో నిరంతరం వాస్తవాలను, సరైన సమాచారాన్ని అందించే క్రియాశీల సోషల్ మీడియా వినియోగదారుల సమూహాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. జాతీయ భద్రతకు ఎదురవుతున్న అత్యంత క్లిష్టమైన సవాళ్లు సంప్రదాయేతరమైనవి, డిజిటల్ రూపంలో ఉన్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ సమస్యల్లో ప్రధానంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం నుంచి ఉద్భవిస్తున్నాయని ఆమె తెలిపారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సాంకేతికంగా సమర్థులైన పౌర సమాజాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డిజిటల్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే గృహ, సంస్థాగత, సామాజిక స్థాయిల్లో నిరంతర నిఘా అవసరమని సూచించారు. ఫిషింగ్, డిజిటల్ మోసాలు, ఆన్‌లైన్ వేధింపుల గురించి పౌరులు ఫిర్యాదు చేయడానికి డిజిటల్ వేదికలు తోడ్పడతాయని తెలిపారు. పౌరులు అందించే తక్షణ వాస్తవిక సమాచారాన్ని విశ్లేషించడం ద్వారా ముందస్తు రక్షణ చర్యలను చేపట్టవచ్చని ఆమె వివరించారు. అప్రమత్తత కలిగిన పౌర సముదాయాలు సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఒక 'రక్షణ కవచంలా పనిచేస్తాయని ఆమె అన్నారు.

మన వ్యూహంలో పౌరుల సంక్షేమానికి, ప్రజా భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దేశ భద్రత, నిఘాలో ప్రతి పౌరుడిని ఒక సమర్థవంతమైన సమాచార వనరుగా మార్చవచ్చని రాష్ట్రపతి తెలిపారు. ప్రజా భాగస్వామ్యం ద్వారా కొనసాగే ఈ పరివర్తన 21వ శతాబ్దపు సంక్లిష్టమైన, బహుముఖ భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయ పడుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజా భాగస్వామ్యం ద్వారా మనమందరం అప్రమత్తమైన, శాంతియుతమైన, సురక్షితమైన, సంపన్నమైన భారత్ ను నిర్మించే దిశగా వేగంగా ముందుకు సాగుతామని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు.

# వెంకట దాస్ భౌతికకాయం వద్ద నివాళి



అమరావతి, డిసెంబర్ 25:నాగాయలంక మండలం పర్రచివర శివారు బిల్లిగ్రాహం నగరులో గ్రామ ప్రముఖులు, డీసీసీ మాజీ కార్యదర్శి, స్టేట్ హౌసింగ్ బోర్డు మాజీ డైరెక్టర్, మండలి వెంకట కృష్ణారావు స్నేహితులు మంచాల వెంకట దాస్ (92) మృతి చెందారు. గురువారం ఆయన భౌతికకాయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. వెంకటదాస్ కుమారుడు, టీడీపీ మండల నాయకులు మంచాల తిరుపతి వరప్రసాద్ (బాబు), మనుమడు, టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు మంచాల మహేంద్రకుమార్ రాజాలను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగు మహిళ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన మండల నాయకులు బండ్రెడ్డి హరి, అర్పించారు.

# ఆయనకు అంహకారం తెలీదు

**–దేశ సార్వభౌమ్యత్వమే లక్ష్యం**
**–అమెరికానూ లెక్క చేయలేదు**
**–ప్రజాస్వామ్య విలువకే ప్రాధాన్యం**
**–ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి**
**–స్మృతి వనంలో 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ**

గుంటూరు, డిసెంబర్ 25: గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాలెంలో అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి సందర్భంగా 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని గురువారం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు.

ఈ ప్రదేశాన్ని అటల్ బిహారీ వాజ్ పేయి స్మృతి వనంగా తీర్చిదిద్దనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభ జరిగింది. అటల్ బిహారీ వాజ్ పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్ ను ఆవిష్కరించారు.


కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి అన్ని రంగాల్లో నాకు ప్రేరణ అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పొక్రాన్ అణ్వాయుధ పరీక్షలు చేశారని, అమెరికా ఆంక్షలు విధించినా పట్టించుకోలేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు.

గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురీదుతానని చెప్పేవారని తెలిపారు. సమృద్ధి భారత్, నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి వికసిత్ భారత్ కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాదును ఐ.టి రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను క్వాంటం వ్యాలీ కి రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించుటకు ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ఆనంద ఆంధ్ర ప్రదేశ్ గా రూపాంతరం చెందాలని ఆకాక్షించారు.

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సుజల ధార, వంబే కాలనిలు, కిసాన్ క్రెడిట్ కార్డులు వంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో చొరవ చూపారని అన్నారు.

కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తి అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో దౌత్య దృక్పథం గొప్పదన్నారు.

అధికారం ఉన్నా అహంకారం లేని నాయకుడు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజలు ముఖ్యం, పదవులు కాదని స్పష్టం చేశారు.



సమాజంలో ముందుచూపు గల వ్యక్తిగా చంద్రబాబు నాయుడును గుర్తించారని, టెలికం సంస్కరణలలో ముఖ్య మంత్రి సూచనలు స్వీకరించారని తెలిపారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వాజ్ పేయి అజాత శత్రువు అన్నారు. అనేక కార్యక్రమాలకు వాజ్ పేయి శ్రీకారం చుట్టారని, ఆ పునాదులపై ప్రస్తుతం గట్టి వ్యవస్థ ఏర్పాటు అవుతుందన్నారు. విలువలుగల రాజకీయాలు చేశారని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రిగా దేశం గొప్పదనాన్ని చాటి చెప్పారని అన్నారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్ పేయి అన్నారు. వివిధ రంగాల్లో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్ర బి.జె.పి అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ 15 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ జరిగిందన్నారు. సుపరిపాలన కేంద్రంను అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. సంస్కృతికి నిలయంగా దేశం ఉండాలని, చివరి వ్యక్తికి అవకాశాలు అందాలని ఆలోచన చేసిన వ్యక్తి అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శప్రాయుడు అన్నారు.

తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో సుపరిపాలనకు ఆద్యుడు అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు సి.యం.రమేష్, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, శాసన సభ్యులు నసీర్ అహ్మద్, నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వర రావు, ఎన్ రమేష్‌నాయుడు, కృష్ణయ్య, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ పాల్గొన్నారు


ప్రేమ ఆహ్వానము సేవ
చిమ్మపూడి ఫౌండేషన్ హైదరాబాద్
(సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ)
శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి రచించిన
నానీల ఖజానా
గ్రంథావిష్కరణ
తేది: 28-12-2025 ఉదయం 10.00 గం॥లకు
వేదిక : డాక్టర్ కె.వి.రమణాచారి గారి (IAS Rtd.) క్యాంప్ కార్యాలయం నఫీజ్ మంజిల్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్.
ముఖ్యఅతిథి, గ్రంథావిష్కర్త
డా॥ కె.వి.రమణాచారి గారు (IAS Rtd.)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు, చిమ్మపూడి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ దాస్యం సేనాధిపతి గారు, ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు
ప్రారంభోపన్యాసకులు: శ్రీ శ్రీభాష్యం యదుమోహన్ గారు, యదు గ్రాఫిక్స్ & Y8 టీ.వి. చానల్ డైరెక్టర్
గౌరవ అతిథి, గ్రంథసమీక్షకులు : డా॥ వై. రామకృష్ణా రావు గారు, ప్రముఖ సాహితీవేత్త
ఆత్మీయ అతిథి : డా॥ పోరెడ్డి రంగయ్య గారు, అధ్యక్షులు, తేజ సాహిత్య సేవా సంస్థ
సభాసమన్వయకర్త : శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారు, అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్
వందన సమర్పణ : శ్రీ చిమ్మపూడి రవికుమార్ గారు, ఉపాధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్
యువ కవి సమ్మేళనం
ఇందులో పాల్గొను కవులు, కవయిత్రులు :
మిద్దె సురేశ్, బి.హెచ్.ఐ.ఎల్. ప్రసాద్,జెట్టబోయిన శ్రీకాంత్, ఈదోళ్ల రేణుక, ద్యాగలి సాత్విక, దేగల వైష్ణవి, కొండా సాయి ప్రణవి, మామిడి అక్షిత, పోలగాని భాను తేజ శ్రీ.కె.పి. లక్ష్మీనరసింహ
సదా మీ సేవలో - చిమ్మపూడి ఫౌండేషన్ కార్యవర్గం

# 'సనాతన ధర్మంపై అటల్ దృక్కోణం' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉప రాష్ట్రపతి



న్యూఢిల్లీ, డిసెంబర్ 25:రాజ స్థాన్ శాసనసభ స్పీకర్ శ్రీ వాసు దేవ్ దేవనాని రచించిన 'సనాతన ధర్మంపై అటల్ దృక్కోణం' పుస్తకాన్ని ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి. రాధాకృష్ణన్ ఇవాళ న్యూఢిల్లీలోని ఉప రాష్ట్రపతి ఎన్‌క్లేవ్‌లో ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా రచ యితను ప్రశ ంసిస్తూ– ఈ పుస్తకాన్ని సమయో చిత, కీలక రచనగా అభివర్ణిం చారు. ప్రత్యేకి ంచి... దేశ పూర్వ ప్రధానమంత్రి భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి నిర్వ హిం చుకుం టున్న తరుణంలో ఈ పుస్తకం మరింత ప్రాధాన్యం సంతరిం చుకున్నదని ఆయన వ్యాఖ్యానిం చారు.శ్రీ అటల్ బిహారీ వాజ్‌పే యి కేవలం ఒక వ్యక్తి కాదని.. ఒక వ్యవస్థ అని అభివర్ణిస్తూ– సిద్ధాంతాలు, విలువలపై నిలు వెత్తు నిబద్ధతకు ఆయన జీవితం, నాయకత్వం ప్రతిబింబమని ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

శ్రీ వాజ్‌పేయితో తన వ్యక్తిగ త అనుబంధాన్ని గుర్తుచేసు కుంటూ– ఆయన ప్రధాన మంత్రిగా ఉన్నపుడు 12వ, 13వ లోక్‌సభల సభ్యుడి గా ఎంతో నేర్చుకునే అవకాశం లభించిందని ఉప రాష్ట్రపతి అన్నారు. అలాగే జనసంఘ్ రోజులలో ఆయనతో తనకుగల మధుర స్మృతులను పంచుకు న్నారు. దేశంలో ఎమర్జెన్సీ విధించడానికి ముందు కోయంబ త్తూరులో శ్రీ వాజ్‌పేయి కోసం ఒక పెద్ద బహిరంగ సభను నిర్వహించానని, అటువంటి ఎన్నో అనుభవాలు తనపై ప్రగాఢ, శాశ్వత ముద్ర వేశాయని తెలిపారు.

దేశాన్ని ప్రగతి పథంలో నడిపే దిశగా శ్రీ వాజ్‌పేయి కృషిని ప్రముఖంగా ప్రస్తావిస్తూ దూరదృష్టి గల ఆయన నాయక త్వం భారత్‌ను అనేక రంగాలలో వినూత్నంగా మార్చివేసిందని పేర్కొన్నారు. 'ఆపరేషన్ శక్తి' కింద 1998 మే నెలలో వాజ్‌పేయి నాయకత్వాన నిర్వహి ంచిన పోఖ్రాన్ అణు పరీక్షలు విజయవంతం కావడా న్ని ఉప రాష్ట్రపతి గుర్తుచేశారు. ఆనాటి ఆయన నిర్ణయాత్మక నాయకత్వం ప్రపంచ వేదికపై భారత్ ఆత్మవిశ్వాసాన్ని, సంక ల్పాన్ని శక్తిమంతంగా ప్రదర్శిం చిందని పేర్కొన్నారు. అటల్ జీ స్ఫూర్తిదా యక నినాదం "జై జవాన్.. జై కిసాన్.. జై విజ్ఞాన్'' దేశ శక్తిసామర్థ్యాలపై ఆయన సమగ్ర దృక్పథాన్ని ప్రతిబిం బించిందని గుర్తుచేసుకున్నారు.

ప్రాంతీయ ఆకాంక్షలపై ఆయనకుగల లోతైన అవగాహన, వికేంద్రీకృత–ప్రతిస్పందనాత్మక పాలన అవసరం ప్రాతిపదికన ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ రాష్ట్రాల ఏర్పాటులో శ్రీ వాజ్‌పే యి దార్శనికత తిరుగులేనిదని ఉప రాష్ట్రపతి స్పష్టం చేశారు. అలాగే, సమ్మిళిత వృద్ధితోపాటు అత్యంత వెనుకబడిన వర్గాలకు న్యాయం దిశగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం శ్రీ వాజ్‌పేయి నిబద్ధతను మరింతగా చాటుతుందని పేర్కొన్నారు. జార్ఖండ్ ఏర్పడిన రెండు దశాబ్దాల తర్వాత ఆ రాష్ట్రానికి గవర్నర్‌గా స్వీయానుభవాన్ని పంచుకుంటూ– శ్రీ వాజ్‌పేయి దార్శనిక నిర్ణయాల దీర్ఘకాలిక ప్రయోజనాలను అక్కడ ప్రత్యక్షం గా చూశానని వ్యాఖ్యానించారు.

శ్రీ వాజ్‌పేయి సుపరిపా లనకు ఎనలేని ప్రాధాన్యమి చ్చేవారని, అందుకే ఆయన జయంతిని నేడు 'సుపరిపాలన దినోత్సవం'గా నిర్వహించు కుంటున్నామని ఉప రాష్ట్రపతి అన్నారు. దేశాభివృద్ధికి బలమైన పునాదులు వేసిన ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్, విద్యుత్ రంగంలో సంస్కరణలు వంటి చారిత్రక కార్యక్రమాలను ఆయన ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర రహదారి రవాణా–జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ, వ్యవసాయ–రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ భగీరథ్ చౌదరి, రాజస్థాన్ శా సనసభ స్పీకర్– పుస్తక రచయిత శ్రీ వాసుదేవ్ దేవనాని తదితర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రి కిటకిట

**–అమ్మవారి ఆలయానికి పోటెత్తిన భక్తులు**
**–పూర్తిగా నిండిన క్యూ లైన్లు**
**–సామాన్య భక్తులకు పెద్దపీట**
**–2 గంటలపాటు వీఐపీ సిఫార్సు దర్శనాలు రద్దు**
**–విస్తృత ఏర్పాట్లు చేసిన అధికారులు**

అమరావతి, డిసెంబర్ 25:విజయవాడలోనే ఇంద్రక లాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువై ఉన్న కనకదుర్గమ్మ వారి దర్శనా నికి భక్తులు పోటెత్తారు. గురువా రం సెలవు రోజు కావడంతో అమ్మవారి దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తుల రాకతో ఇంద్రకీలాద్రి కిక్కిరిసింది.

గురువారం తెల్లవారుజాము నుంచి భక్తుల రాక క్రమక్రమంగా పెరగడంతో అన్ని క్యూ లైన్‌లలో భక్తులు రద్దీగా కనిపించారు. భక్తుల కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. దేవస్థానంలోని అధికారులకు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించిన ఈవో స్వ యంగా పర్యవేక్షించారు. భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాలలో రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఆయా ప్రాంతాలలో ఏఈఓ లకు సూప రింటెండెంట్‌లకు ప్రత్యేక విధుల ను కేటాయించారు.

సామాన్యులకే పెద్దపేట..

అమ్మవారి ఆలయానికి భక్తుల రాక క్రమంగా పెరిగిన నేపథ్యం లో ముందస్తు చర్యలలో భాగంగా మధ్యాహ్నం రెండు గంటల పాటు వీఐపీ సిఫార్సు దర్శనాలను అధికారులు రద్దు చేశారు. క్యూలైన్ల(నబీవబీవబ)లో భక్తులను త్వరగా పంపించే క్రమంలో 500 రూపాయల టికెట్లను జారీ చేయడం కూడా నిలుపుదల చేసి సామాన్య భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని త్వరగా అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈఓ శీనా నాయక్ ఆలయంలోని రద్దీ ప్రదే శాలలో పర్యటిస్తూ అక్కడ భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తూ భక్తులతో స్వయంగా మాట్లాడి వారి అభిప్రా యాలను తెలుసుకు న్నారు.

# క్రీస్తు మార్గాన్ని అనుసరించాలి



అమరావతి, డిసెంబర్ 25: గుడివాడ పట్టణం సత్యనారాయణపురంలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ముందుగా దైవ సేవకులు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌క్రిస్మస్ కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు.

ఈ సందర్భంగా విశ్వాసులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు దేవుడు చూపిన మార్గాలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరిపై దేవ దేవుని కరుణాకటాక్షాలు ఉండాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, మండల అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, పార్టీ నాయకులు వేమూరి త్రినాథ్, సుంకర వెంకట్, గుండు వెంకట్రావు, మీరా షరీఫ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 2 నుండి 9 వ తేది వరకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ

**–కలెక్టర్ జి.రాజకుమారి**

అమరావతి, డిసెంబర్ 25: రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ ఆదేశాల మేరకు, తిరిగి సర్వే చేయబడిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను వచ్చే ఏడాది జనవరి 2 నుంచి 9 వరకు పంపిణీచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ జి. రాజకుమారి ఈ రోజు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ భూమి, పట్టా దార్ పాస్ పుస్తకాలపై హక్కుల చట్టం, 1971 ప్రకారం పునః సర్వేలో భాగంగా రూపొందించిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలలో రాజకీయ పార్టీల లోగోలు, పేర్లను తొలగించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నాన్ని చేర్చడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో, జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సజావు గా, పారదర్శకంగా పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు.

కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సందర్భంగా జనవరి 2 నుంచి 9 వరకు ప్రతీ రెవెన్యూ గ్రామంలో గ్రామసభలు నిర్వ హించి, అర్హులైన పట్టాదారులకు ఎటువంటి పొరపాట్లు లేకుండా పాస్ పుస్తకాలు అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

పంపిణీ ప్రక్రియలో వెబ్‌ల్యా ండ్ రికార్డులతో ముద్రిత పాస్ పుస్తకాలను పూర్తిగా క్రాస్ చెక్ చేయాలని, సంబంధిత పట్టాదా రుల బయోమెట్రిక్ ధృవీకరణ ద్వారా మాత్రమే పాస్ పుస్తకాలు అందజేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైన బయోమెట్రిక్ పరికరాలు ముందుగానే అందుబాటులో ఉ ంచాలని సూచించారు.

వీఆర్వోల ద్వారా ఆన్‌లైన్ ఇ–కేవైసీ అప్లికేషన్‌ఉపయోగించి పంపిణీ ప్రక్రియ చేపట్టాలని, లబ్ధిదారుల నుంచి సరైన రసీదును రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు.

అలాగే, పాత పట్టాదార్ పాస్ పుస్తకాలను తిరిగి సేకరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించి, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సహా అన్ని వాటాదారులకు షెడ్యూల్‌ను ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

పంపిణీ కార్యక్రమం సజావుగా, సమయపాలనతో జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వారీ పంపిణీ షెడ్యూల్‌ను ఈ నెల 30 నాటికి భూపరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయానికి పంపించాలని అధికారులను ఆదేశిస్తూ, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో, బాధ్యతాయుతంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ధన్‌బాద్ ఐఐటి (ఐఎస్ఎం) లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, వర్చువల్ రియాలిటీ మైన్ సిమ్యులేటర్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి జి కిషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: జార్ఖండ్‌లో రెండు రోజుల పర్య టన సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిష న్ రెడ్డి ఈ రోజు ఐఐటి (ఐఎస్ ఎం) ధన్‌బాద్‌లో జాతీయ కీలక ఖనిజాల మిషన్ కింద ఏర్పాటు అయిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించారు. వర్చువల్ రియాలిటీ మైన్ సిమ్యులేటర్ (వీఆర్ఎంఎస్) ను కూడా ఆయ న ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ముఖాముఖిలో ఐఐటి (ఐఎస్ఎం) ధన్‌బాద్ విద్యార్థులతో ఆయన తన ఆలోచనలను పంచుకున్నారు.

కేంద్ర మంత్రి ప్రారంభించిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) కీలక ఖనిజాలలో పరిశోధన, పరిశ్రమ–స్థాయి పరిష్కారాల కోసం జాతీయ స్థాయి ఆధార కేంద్రంగా పనిచేస్తుంది. ఇది ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వే షణ, తవ్వకం, శుద్ధి, పునర్విని యోగం, పునఃఉపయోగ వ్యర్థా ల నుంచి సంపద (వేస్ట్–టు–వెల్త్) వంటి అంశాలపై దృష్టి సారిస్తుంది. పరిశ్రమలోని ప్రముఖ సంస్థలతో పాటు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, సెంట్ పీటర్స్‌బర్గ్ విశ్వవిద్యా లయం వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వా మ్యంతో కూడా పనిచేస్తుంది. అలాగే ఐఐటి గాంధీనగర్, ఐఐటి బీహెచ్‌యూ, సీపీఐ (యూకే) నుంచి మౌలిక వసతుల మద్దతు తీసుకుంటుంది.

ఐఐటి (ఐఎస్ఎం) ధన్‌బాద్ ఆధ్వర్యంలో, కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థలైన నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్‌ల సహకారంతో అభివృద్ధి చేసిన వర్చువల్ రియాలిటీ మైన్ సిమ్యు లేటర్ (వీఆర్ఎంఎస్) దేశంలో బొగ్గు గనుల భద్రత, ఉత్పాదకత కోసం రూపొందించిన తొలి వీఆర్ ఆధారిత గని సిమ్యులే టర్. 360 డిగ్రీల ఇమ్మర్సివ్ వర్చువల్ రియాలిటీ థియేటర్‌తో కూడిన ఈ వీఆర్ఎంఎస్ వాస్తవ గని డేటాను ఉపయోగిస్తుంది. భారీ పరికరాల నిర్వహణ, కీలకమైన భద్రతా ప్రమాణాలతో 20 పైగా శిక్షణ మాడ్యూళ్లను అందిస్తుంది. ఆపరేటర్ల నుంచి సీనియర్ మేనేజర్ల వరకు అన్ని స్థాయిల ఉద్యోగులకు దృశ్య ఆధారిత అంచనా, నిర్ధారణను వీఆర్ఎంఎస్ అందిస్తుంది. ఇది శిక్షణ సమయాన్ని సగానికి తగ్గిస్తుందని, అదే సమయంలో మెరుగైన భద్రతా సంసిద్ధతను అందిస్తుందని అంచనా.

క్యాంపస్ జీవితం, సంస్కృ తిలో ఎప్పటినుంచో ఒక భాగం గా విద్యార్థులు నిత్యం సమావే శమయ్యే సుప్రసిద్ధ, పురాతన ఆర్డీ చౌక్ వద్ద కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి స్నేహపూర్వక వాతా వరణంలో ఐఐటీ (ఐఎస్ఎం) ధన్‌బాద్ విద్యార్థులు, యువ పరి శోధకులతో ఇష్టాగోష్టి సమావేశం నిర్వహించారు. తేనీటితో మొద లైన వారి సం భాషణ సుహృద్భావ వాతావ రణ ంలో అర్థవంతమైన చర్చలు, ఆ లోచనల స్వేచ్ఛా మార్పిడికి అ నువైన వాతావర ణాన్ని సృష్టిం చింది.విద్యార్థులు తమ విద్యా ప్రయాణాలు, పరిశోధనల పట్ల ఆసక్తి, వృత్తి పరమైన ఆకాంక్షలను మంత్రితో పంచుకున్నారు. గనుల రంగంలో సాంకేతికత, ఆవిష్కరణల మారు తున్న పాత్ర, కీలక ఖనిజాలలో అవకాశాలు, సుస్థి రత, పరిశు భ్రమైన ఇంధనం, పరి శోధన ఆధారిత దేశీయ పరిష్కా రాల అవసరం వంటి అంశాలు వారి చర్చల్లో ప్రస్తావనకు వచ్చా యి.

సంప్రదాయ పాత్రల పరిమి తిని దాటి ఆలోచించాలని, తమని తాము జాతీయ అభివృద్ధికి తోడ్ప డేవారుగానూ, గనులు, ఇంధన రంగాలలో సమస్యల పరిష్కార కర్తలుగానూ భావించుకోవాలని శ్రీ కిషన్ రెడ్డి విద్యార్థులను ప్రోత్స హించారు.

యువతతో నిరంతరం అను సంధానం ప్రాముఖ్యతను స్పష్టం చేస్తూ, భారత వ్యూహాత్మక రం గాల భవిష్యత్తును ఆసక్తి, ఆత్మ విశ్వాసం, నూతన ఆవిష్కరణల పట్ల తపన కలిగిన యువతే తీర్చిదిద్దుతుందని కేంద్ర మంత్రి పునరుద్ఘాటించారు. ఈ ఇష్టాగోష్టి సమావేశం సులభంగా చేరుకో వడం, సంభాషణ, విశ్వాసంపై ఆధారపడ్డ నాయకత్వ దృక్పథాన్ని ప్రతిబింబించింది, కొత్త తరం ఆశయాలతో ప్రభు త్వం నేరుగా మమేకమైనప్పుడే అర్థవంతమైన పురోగతి సాధ్యమ వుతుందనే నమ్మకాన్ని మరింత దృఢం చేసింది.

అంతకుముందు, శ్రీ కిషన్ రెడ్డి తన ప్రసంగంలో విజ్ఞాన సృష్టి, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా భారత గనుల రంగం భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఈ సంస్థ కీలక పాత్రను వివరిం చారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (ఐఎస్ఎం) కేవలం గనుల రంగ నిపుణులను తయారుచేసే ఒక ప్రధాన సంస్థ మాత్రమే కాదని, అది ఈ రంగానికి అవసరమైన ఆవిష్క రణలకు, నూతన సాంకేతిక దృక్పథానికి మూల స్తంభం వంటిదని ఆయన పేర్కొన్నారు.గనుల రంగం ప్రస్తుతం ఒక చారిత్రక మలుపులో ఉందని, ఇక్కడ సాంకేతికత, కీల క ఖనిజాలు, సుస్థిరత, జాతీయ భద్రత కలిసి ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని నడిపిస్తున్నాయని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనిక నాయ కత్వంలో, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగం సమాచార సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశోధన ఆధారిత వృద్ధి దిశగా బలమైన ప్రోత్సాహాన్ని పొందుతోందని ఆయన అన్నారు. పరిశోధన, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, జాతీయ స్థాయిలో పరిశోధన, అభివృద్ధి పెట్టుబడులను భారత్ గణనీయంగా పెంచిందని, పేటెంట్ దరఖాస్తుల్లో ప్రపం చంలోనే ఆరో స్థానంలో నిలిచిం దని, డీప్–టెక్, ఆవిష్కరణల వ్యవస్థలో వేగవంతమైన విస్తరణ ను చూస్తోందని ఆయన పేర్కొ న్నారు. గనుల రంగంలో సమాచార సాంకేతికతను విని యోగించి నిరంతర పర్యవేక్షణ, సామర్థ్యాన్ని పెంపొ ందించ డాని కి, పారదర్శకత, భద్రతను బలో పేతం చేయడానికి సహాయప డు తున్న కోల్ సేతు, కోయిలా శక్తి డ్యాష్‌బోర్డ్, ఇంటిగ్రేటెడ్ కమాండ్, కంట్రోల్ సిస్టమ్స్ వంటి పథకాల ప్రాముఖ్యతను ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

అమరావతి, డిసెంబర్ 25: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన ఘటన చల్లపల్లి మండలం, లక్ష్మీపురం పంచా యతీ శివారు రామానగరంలో శుక్రవారం ఉదయం చోటుచేసు కుంది. రామానగరం తోటవారి బజార్‌లో బడ్డీకొట్టు నడుపుకు ంటూ జీవనం సాగిస్తున్న వెలగం అనురాధకు చెందిన తాటాకు ఇంట్లో విద్యుదాఘాతంతో ఒక్కసారిగా మంటలు చెలరేగా యి. వెంటనే స్థానికులు స్పందిం చి అవనిగడ్డ అగ్నిమా పకసిబ్బం దికి సమాచారం అందించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కొంతసేపటి తర్వాత ఫైర్ ఇంజన్ వచ్చి పూర్తిగా మంటలను ఆర్పారు.

ఇంట్లోని వస్తువులన్నీ మంటల్లో కాలిపోవడంతో అనురాధ ఆమె ఇద్దరు ఆడ పిల్లలు రోడ్డున పడ్డారు. భర్త లేకపోవడంతో బడ్డీ కొట్టు నడుపుకుంటూ ఉదయం టిఫిన్ అమ్ముకొని జీవనం సాగిస్తున్న అనురాధకు పెద్ద కుమార్తె తల్లికి చేదోడువాదుడుగా ఇంటి దగ్గరే ఉంటుండగా.. చిన్న కుమార్తె ఇంటర్ చదువుతుంది. పాప ఫీజు కోసం వారాల వాళ్ల దగ్గర అప్పు తీసుకున్న రూ. 15వేలు కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు.

# చారిత్రక సముద్ర మార్గాలను పునర్దర్శించనున్న నౌక

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: భారత పురాతన నౌకా నిర్మా ణాన్ని, సముద్రయాన సంప్రదా యాలను పునరుజ్జీవింప చేస్తూ రూపొందించిన భారత నౌకా దళంలోని సెయిలింగ్ నౌక ఐఎన్ఎస్‌వీ కౌండిన్య 2025 డిసెంబర్ 29న తన తొలి సము ద్రయానాన్ని ప్రారంభించనుంది. గుజరాత్‌లోని పోర్ బందర్ నుంచి మస్కట్, ఒమన్ వరకు ఈ నౌకా యాత్ర కొనసాగు తుంది. అనేక శతాబ్దాలుగా హిందూ మహా సముద్రంతో భారత్‌ను అనుసంధానించిన చారిత్రక సముద్రయాన మార్గాల ను తిరిగి గుర్తు చేసేలా ఈ యాత్ర కొనసాగుతుంది.

భారతీయ నౌకా నిర్మాణానికి సంబంధించిన పురాతన వర్ణనల నుంచి స్ఫూర్తి పొంది.. పూర్తిగా సంప్రదాయ విధానమైన 'స్టిచ్డ్–ప్లాంక్' పద్ధతిలో దీనిని నిర్మిం చారు. చరిత్ర, చేతి వృత్తి నైపు ణ్యం, ఆధునిక నావికా అనుభవ ాల అరుదైన కలయికను ఐఎన్ ఎస్‌వీ కౌండిన్య ప్రతిబింబిస్తుంది. ఆధునిక నౌకల మాదిరిగా కాకుండా.. ఈ నౌకలో చెక్క ఫల కాలను కొబ్బరిపీచుతో తయారు చేసిన తాడు, సహజ రెసిన్లను ఉ పయోగించి ఒకదానితో ఒకటి అతికించారు. ఒకప్పుడు భారతీ య తీర ప్రాంతం వెంబడి, హిందూ మహా సముద్ర తీర ప్రాంతంలో విస్తరించిన నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని ఇది తెలియ జేస్తుంది. ఆధునిక సముద్ర యానం, లోహశోధన శాస్త్రం లేని రోజుల్లో పశ్చిమాసియా, ఆఫ్రికా, ఆగ్నేయాసియా కు సుదీర్ఘ సాహసయాత్రలు చేసేలా భారతీ య నావికులకు ఈ సాంకేతికత వీలు కల్పించింది.

దేశీయ విజ్ఞాన వ్యవస్థలను తిరిగి అన్వేషించి, పునరుద్ధ రించేందుకు భారత్ చేపడుతున్న చర్యల్లో భాగంగా .. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారతీయ నౌకా దళం, హోడీ ఇన్నోవేషన్స్ సంస్థ మధ్య కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం ద్వారా ఈ ప్రాజెక్టును చేపట్టారు. నౌకా నిర్మాణంలో నిపుణుడైన శ్రీ బాబూ శంకరన్ మార్గనిర్దేశంలో సంప్రదాయ హస్త కళాకారులు ఈ నౌకను నిర్మించారు. దీనికి అవసరమైన పరిశోధన, నమూనా, పరీక్షల్లో భారతీయ నౌకాదళం, విద్యా సంస్థలు విస్తృతంగా తోడ్పాటునందించాయి. ఈ నౌక సముద్రయానానికి అనుకూలంగా ఉంటుంది.

ఈ నౌకకు ప్రసిద్ధ నావికుడు కౌండిన్య పేరును పెట్టారు. ఈయన ప్రాచీన కాలంలో భారత్ నుంచి ఆగ్నేయాసియాకు ప్రయాణం చేశారని భావిస్తారు. ఈ నౌక సముద్రయాన దేశంగా భారత్ పోషించిన చారిత్రక పాత్రను ప్రతిబింబిస్తుంది.

# దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి



కామారెడ్డి, డిసెంబర్ 25:దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని పట్టణ, వార్డు సభ్యులు ప్రవాస భారతీయుడు పెద్దబచ్చ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఎడపాయల దుర్గమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? అమ్మవారి దయ వల్ల బిక్కనూరు పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అన్ని వర్గాల ప్రజలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తమ వార్డు కాకుండా పట్టణంలో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా? తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలో గల చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శంకర్, రవి, తదితరులున్నారు.

# ఘనంగా వాజ్ పేయ్ శతజయంతి

యాదాద్రి, డిసెంబర్ 25:భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయ్ శతజయంతి ఉత్సవాలను ఇవాళ పార్టీ మున్సిపల్ అధ్యక్షు రాలు కడారి కల్పనా ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు రమణగోని శంకర్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయ్ ఎన్నో సంస్కరణలు దేశా నికి అందించి గొప్ప రాజ నీతి యోగ్యతను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్, చౌటుప్పల్ మండల కమిటీ ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి, మున్సిపల్ మాజీ ప్రధాన కార్యద ర్శి కడారి ఐలయ్య యాదవ్, తూ ర్పునూరి నరసింహ, 29వ బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, 30వ బూత్ అధ్యక్షులు బత్తుల మహేష్, ఎర్రగోని సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, బొడ్డు మల్లేశం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# సెంట్రల్ అగ్రి వర్సిటీకి కోసం కేంద్రమంత్రికి వినతిపత్రం

**–కొబ్బరి పార్క్ లేదు**
**–ఆక్వా ల్యాబ్ అవసరం**
**–మ్యాంగో బోర్డు ఇవ్వండి**
**–సూక్ష్మ నీటి సాగు విస్తరణకు**
**–రూ. 695 కోట్లు కేటాయించండి**

**కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ కు ఏపీ సీఎం చంద్రబాబు వినతి**

అమరావతి, డిసెంబర్ 25:వ్యవసాయం–అనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు.

కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం?2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఇందుకు సంబంధించి.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్లు చెప్పారు.

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. వ్యవసాయం –అనుబంధ రంగాల్లో 10.70 శాతం వృద్ధి నవెూదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు.

# ఏసుక్రీస్తు బోధనలు మార్గదర్శకం

**క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**




మంచిర్యాల, డిసెంబర్ 25: ప్రపంచంలో శాంతి, ఐక్యత నెలకొనాలంటే ఏసుక్రీస్తు బోధనలు ప్రతిఒక్కరూ ఆచరించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇవాళ బెల్లంపల్లి పట్టణంలోని కల్వరి మినిస్ట్రీస్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఇదే కల్వరి చర్చిలో క్రిస్మన్ వేడుకల్లో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. ఆ రోజున ఏసుక్రీస్తు ఆశీస్సులు నాకు లభించాయి. అదే దీవెనల ఫలితంగా నేడు మంత్రి పదవిలో సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సన్మార్గంలో నడుచుకోవాలని, నిజాయితీ, సేవాభావంతో జీవించాలని ఏసుక్రీస్తు బోధించారు. ఈ క్రిస్మస్ పర్వదినాన ఆ బోధనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఐక్యత, సహనం, ప్రేమతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈసందర్భంగా చర్చి పాస్టర్ ప్రవీణ్ తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మెన్ ముత్తినేని రవికుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కార్యూరి రాంచందర్, గిరిజన సంక్షేమ శాఖ (ఐటీడీఏ) రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ జక్కుల శ్వేత శ్రీధర్, బుచ్చయ్యపల్లి గ్రామ సర్పంచ్ జాడి మహేష్, కాంగ్రెస్ నాయకులు ముత్తే భూమయ్య, కనక రాజు, దుర్గం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మంచిర్యాల, డిసెంబర్ 25: దండేపల్లి మండలంలోని దండేపల్లి, మ్యాదరిపేట, గ్రామాల్లో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసి ఉదయం నుండి మహిళలు వారి ఇంటి ముందు రంగుల ముగ్గులు వేసుకుని పండుగను జరుపుకున్నారు. చర్చి ఫాదర్ తో కలిసి యేసు క్రీస్తు బోధనలతో వాడవాడలా డీజే పాటలతో టపాకాయలు కాలుస్తూ క్రైస్తవులు సంబరాలు చేసుకున్నారు. చర్చిలల్లో ప్రత్యేక పూజలు చేస్తూ భజనలు చేశారు. కొంతమంది క్రైస్తవ సోదరులు కేకులు కట్ చేశారు. క్రిస్టియన్ మత గురువులు యేసు ప్రభు జన్మదిన సందర్భంగా ఆయన ప్రాధాన్యత గురించి వారికి వివరించారు. అనంతరం చర్చిల వద్ద అన్నదానం నిర్వహించి క్రిస్మస్ పండగను జరుపుకున్నారు.

# గణతంత్ర మండపంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:ఈ రోజు (2025 డిసెంబర్ 23) రాష్ట్రపతి భవన్‌లోని గణతంత్ర మండపంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈ ఏడాది రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాలను అందజేశారు.

రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాల రెండో ఎడిషన్‌లో భాగంగా విజ్ఞాన్ రత్న, విజ్ఞాన్ శ్రీ, విజ్ఞాన్ యువ, విజ్ఞాన్ టీమ్ అనే నాలుగు విభాగాలలో మొత్తం 24 అవార్డులను శాస్త్రవేత్తలకు అందించారు.

శాస్త్ర సాంకేతికత, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణల వంటి వివిధ రంగాలలో వ్యక్తిగతంగా లేదా బృందాలుగా శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఆవిష్కర్తలు చేసిన విశేషమైన కృషిని గుర్తించడమే ఈ రాష్ట్రీయ విజ్ఞాన్ పురస్కారాల ప్రధాన లక్ష్యం.

# సర్వమానవాళికి శాంతి బోధకుడు క్రీస్తు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 25: సర్వ మానవాళికి శాంతి ప్రబోధకుడు ఏసుప్రభువు అని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఫాతిమా పూర్ గ్రామంలో గల ఫాతిమా మాత చర్చిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్విన్ రెడ్డి, దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై కేక్ ను కట్ చేసి క్రైస్తవులతో కలిసి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, ఫాదర్ సొల్మన్ రెడ్డి, మర్రెడ్డి, సాంసన్ రెడ్డి, యాగారెడ్డి, మదీయాస్ రెడ్డి, బాల్రెడ్డి, ఇన్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రాజారెడ్డి, జోసఫ్ రెడ్డి, చిన్నపరెడ్డి, జైపాల్ రెడ్డి, ఆరోగ్య రెడ్డి, గోపాల్ గౌడ్, సోమ్లా నాయక్, శ్రీనివాస్ గౌడ్, బ్యాగరీ యాదయ్య, జంగగళ్ళ కృష్ణయ్య, శ్రీరాములు, రాములు గౌడ్, బోకుల రాజు, బ్యాంక్ సురేష్, శాంసంన్ రెడ్డి, రాజు గౌడ్, లింగం గౌడ్, చిర్ర రాజు, శివ చారి, సాగర్, అనిల్, దయానంద రెడ్డి, ఫాతిమాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితిని, నియంతృత్వ పాలనని పారదోలడంలోనూ ఆయనది ముఖ్యపాత్ర

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: పూర్వ ప్రధానమంత్రి, రైతు లోకానికి మహా నేత, భారత రత్న చౌధరీ చరణ్ సింగ్ గారి జయంతి సందర్భంగా కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఆయనకు నివాళులు అర్పించారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు. పూర్వ ప్రధానమంత్రి, రైతు లోక మహా నేత, భారత రత్న చౌధరీ చరణ్ సింగ్ గారి జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను.

చౌధరీ చరణ్ సింగ్ తన జీవితాన్ని వ్యవసాయ వ్యవస్థ అభ్యున్నతికి, రైతుల సంక్షేమానికి, సామాజిక సేవ కి అంకితం చేశారు.

పరిపాలనలో రైతులకి, వ్యవసా యానికి అగ్రప్రాధాన్యాన్ని ఇచ్చిన ధైర్యశాలి ఆయన. అత్యవసర పరిస్థితిని, నియంతృత్వ హయాం ని పారదోలడంలో కూడా ఆయన ప్రముఖ పాత్రను పోషించారు.

# స్టాండింగ్ కౌన్సిల్ వెంకటాచలపతికి సన్మానం

యాదాద్రి డిసెంబర్ 25: యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ పట్టణానికి చెందిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది బాల్యం వెంకటాచలపతిని కేంద్ర ప్రభుత్వం స్టాండింగ్ కౌన్సిల్‌గా చౌటుప్పల్ కు చెందిన బాల్యం వెంకటాచలపతి యాదాద్రి భువనగిరి జిల్లాకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించారు. ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇవాళ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కైరంకొండ అశోక్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో వెంకటాచలపతిని సన్మానించారు.

అదేవిధంగా మాజీ ప్రధాని, దివంగత నేత అటల్ బీహార్ వాజపేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఇన్‌ఫ్లూయెంజా చింతన్ శిబిరం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్ సీడీసీ), ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత్ తో కలిసి డిసెంబర్ 22, 23 తేదీల్లో న్యూఢిల్లీలో రెండు రోజుల ఇన్‌ఫ్లూయెంజా చింతన్ శిబిరాన్ని నిర్వహించింది. ఇన్‌ఫ్లూయెంజా సంసిద్ధత, ప్రతిస్పందన కోసం అంతర్–మంత్రిత్వశాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం'' ఇతివృత్తంతో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ శిబిరంలో మంత్రిత్వశాఖ విపత్తు నిర్వహణ విభాగం, భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), పశుసంవర్ధక, పాడిపరిశ్రమ విభాగం (డీఏహెచ్ డీ), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డీసీజెస్ (ఎన్ఐహెచ్ఎస్ఏడీ)కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే ఇన్‌ఫ్లుయెంజా సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణమే స్పందించే విధానాలను బలోపేతం చేయడానికి ఈ శిబిరం ఒక నిర్మాణాత్మక వేదికను అందించింది.

చింతన్ శిబిర తొలి కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా వీడియో సందేశం ద్వారా ప్రారంభించారు. ఇన్ఫ్లుయెంజా వంటి మహమ్మారులను ఎదుర్కోవడంలో దేశ సామర్థ్యాన్ని పెంపొందించడానికి, ముందస్తు ప్రణాళికలు సహా సమన్వయంతో కూడిన జాగ్రత్తలు, ప్రతిస్పందన చర్యలు ప్రాముఖ్యతను ఆయన ప్రస్తావించారు. సమగ్ర వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమం (ఐడీఎస్‌పీ) కీలక పాత్రను ప్రస్తావించారు. బలమైన, సహకార నిఘా వ్యవస్థలను నిర్ధారించడానికి కేంద్ర–రాష్ట్రాల మధ్య సమన్వయ ప్రయత్నాల గురించి వివరించారు.

చింతన్ శిబిరంలో ఆరోగ్యం, పశుసంవర్ధక, వ్యవసాయం, పర్యావరణం వంటి మంత్రిత్వ శాఖల నుంచి సుమారు 100 మంది ప్రముఖ ప్రతినిధులు, ప్రముఖ పరిశోధనా సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయ భాగస్వాములు పాల్గొన్నారు. ఇది ప్రభుత్వ 'వన్ హెల్త్', 'ఏకోన్ముఖ ప్రభుత్వ విధానం' అనే విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది. గతంలో ఇన్‌ఫ్లూయెంజా కేసులు నమోదైన పదకొండు రాష్ట్రాలు ఈ శిబిరంలో స్వయంగా పాల్గొన్నాయి. రాష్ట్ర, జిల్లా నిఘా విభాగాల నుంచి ఐడీఎస్‌పీ అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఉత్తమ పద్ధతులను, అనుభవాలను పంచుకోవడం ద్వారా పరస్పర అభ్యాసానికి అవకాశం కలిగింది. చర్చల్లో సాంకేతిక ప్రదర్శనలు, నిపుణుల చర్చలు, గ్రూప్ వర్క్ సమావేశాలు, రాష్ట్ర ప్రదర్శనలు ఉన్నాయి.

ఇన్‌ఫ్లూయెంజా ఇప్పటికీ ప్రజారోగ్యానికి ముఖ్యమైన సవాలుగా నిలుస్తోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు ఇది తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుంది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కాలానుగుణంగా వచ్చే ఇన్‌ఫ్లూయెంజా కేసుల ధోరణులను ఐడీఎస్‌పీ వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తుంది. ఇన్ఫ్లుయెంజాను ఎదుర్కోనేందుకు సరైన జాగ్రత్తలు అవసరమని, ఈ సిద్ధత విజయవంతంగా జరగాలంటే వివిధ రంగాల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే నిఘా వ్యవస్థను బలపరచడం, ప్రయోగశాల సామర్థ్యాన్ని పెంచడం, వైద్య సన్నద్ధతను బలోపేతం చేయడం వంటి చర్యల ద్వారా సీజనల్, జంతువుల ద్వారా వచ్చే ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని త్వరగా గుర్తించి దానికి అడ్డుకునేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఇన్‌ఫ్లూయెంజా మహమ్మారిని ఎదుర్కోవడానికి ఒక వ్యవస్థీకృత సన్నద్ధత పరిశీలన జాబితాను రూపొందించడం చింతన్ శిబిరం ముఖ్య ఫలితాల్లో ఒకటి. కేంద్రం, రాష్ట్రాలు, జిల్లాలకు మార్గదర్శకంగా ఉండే ఈ చెక్‌లిస్టు ముఖ్యంగా ఈ క్రింది నాలుగు ప్రధాన విభాగాలపై దృష్టి సారిస్తుంది.

సీజనల్, జంతువుల ద్వారా వచ్చే ఇన్‌ఫ్లూయెంజాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఏకోన్ముఖ ప్రభుత్వం, వన్ హెల్త్ విధానాన్ని అనుసరించాలనే ఏకాభిప్రాయంతో చింతన్ శిబిరం ముగిసింది. మానవ, జంతు, వన్యప్రాణులు సంబంధిత రంగాల్లో సమగ్ర నిఘా వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రయోగశాలలు, జన్యువిశ్లేషణ సామర్థ్యాలను మెరుగుపరచడం, సకాలంలో సమాచార మార్పిడి, ప్రతి రంగానికి చెందిన చర్యా ప్రణాళికలను జాతీయ మహమ్మారి సిద్ధత ప్రణాళికకు అనుసంధానం చేయడానికి వివిధ మంత్రిత్వ శాఖలు అంగీకరించాయి. ఈ చర్చల ద్వారా ఇన్‌ఫ్లుయెంజా, ఇతర శ్వాసకోశ వైరల్ వ్యాధులను నివారించడం, తొలిదశలో గుర్తించడం, ఎదుర్కోవడానికి సమన్వయంతో కూడిన జాతీయ చర్యలకు భారత్ కట్టుబడి ఉందని మరోసారి నిరూపితమైంది.

# ఘనంగా సద్గురు పూలాజి బాబా సమాధి మహోత్సవాలు

## –పులాజి బాబా ఆధ్యాత్మిక సేవలు చరిత్రలో నిలిచిపోతాయి



అసిఫాబాద్ ,డిసెంబర్ 25: కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్ లో గల సిద్దేశ్వర సంస్థాన్ ఆలయంలో ఇవాళ శ్రీశ్రీశ్రీ సద్గురు పులాజి బాబా ఎనిమిదవ సమాధి మహోత్సవ పుణ్యతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ పార్టీ ఇన్చార్జి మురళీధర్ రావు, అసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు అత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యాం నాయక్, బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యేలు ఉత్తంరావు ఇంగ్లే, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, నాందేవ్ శశానే ప్రముఖులు పాల్గొని శ్రీ శ్రీ సద్గురు పులాజి బాబా సమాధి మందిరంలో ప్రత్యేక పూజలు చేసి బాబా ఆశీస్సులు తీసుకున్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పులాజి బాబా ఆధ్యాత్మిక ధ్యాన సేవలను ప్రారంభించి భావ్య ప్రపంచానికి చాటి చెప్పారని వారు కొనియాడారు. బాబా చూపిన సన్మార్గ ఆధ్యాత్మిక ధ్యాన సేవలు భక్తుల గుండెల్లో నిలిచిపోతాయన్నారు. బాబా నిస్వార్ధంగా కులం, మతం, భేదం, ధనికుడు నిరుపేద లేకుండా ధ్యానాధ్యాత్మిక సేవలు అందించారని వక్తలు కొనియాడారు. బాబా చూపిన సన్మార్గాలతో లక్షలాది కుటుంబాలు చెడు వచనాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక సన్మార్గంలో నడుస్తున్నాయని పట్నాపూర్ లో పులాజి బాబా పేరట ఆధ్యాత్మిక పాఠశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, జిల్లా ఇన్చార్జి మంత్రితో మాట్లాడతానని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు.

బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జి మురళీధర్ రావు వక్తలు మాట్లాడుతూ పులాజి బాబా ఆధ్యాత్మిక ధ్యాన మార్గాలతో వేలాది కుటుంబాలు సన్మార్గంలో నడుస్తున్నాయని, రాబోయే రోజుల్లో పట్నాపూర్ సిద్దేశ్వర సంస్థ ఒక క్షేత్రంగా మారుతుందని అన్ని పార్టీలు పూలాజి బాబా చేసిన మానవసేవ ఆధ్యాత్మిక సేవలను చాటి చెప్పాలని కోరారు. బాబా చూపిన సన్మార్గాలతో ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చేసిన సేవలను మానవ జీవితాల్లో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.

ఈవేడుకలకు తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి సద్గురు పూలాజి బాబా ఆలయంలో పూజలు చేసి ఆయన ఆశీస్సులు పొందారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో సిద్దేశ్వర సంస్థ కిటకిటలాడింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జైనూర్ సీఐ రమేష్ జైనూర్, సిర్పూర్ (యు) ఎస్ ఐ లు రవికుమార్, రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ రావు, పట్నాపూర్ సర్పంచ్ కందారే లక్ష్మీబాయి బాలాజీ, డి.ఎస్.పి రఘునాథ్, విద్యుత్ శాఖ ఎస్సీ ఈ శేషారావు, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీరామ్ నాయక్, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కొడప ప్రకాష్ వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు నాయకులు, సర్పంచ్ లు సిద్దేశ్వర సంస్థాన్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైన పెసా మహోత్సవం

అమరావతి, డిసెంబర్ 25:విశాఖపట్నంలో రెండు రోజుల పాటు (23–24 డిసెంబర్ 2025) నిర్వహిస్తున్న పెసా మహోత్సవం ఈ రోజు (మంగళవారం) ఘనంగా ప్రారంభమైంది. పంచాయతీలు (షెడ్యూల్డ్ ఏరియాల విస్తరణ) చట్టం, 1996 ప్రాముఖ్యతను చాటిచెప్పేలా నిర్వహిస్తున్న ఈ మహోత్సవం ప్రతిష్టాత్మక ఆర్.కే. బీచ్ వేదికగా నిర్వహించిన 'పెసా రన్'తో ఉత్సాహంగా మొదలైంది.

పెసా రన్ ను అర్జున అవార్డు గ్రహీత, ప్రముఖ భారతీయ ఆర్చర్ శ్రీమతి జ్యోతి సురేఖ వెన్నం ప్రారంభించగా.. ఇందులో అన్ని వయస్సుల వారు, ముఖ్యంగా గిరిజన యువత పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ముక్తా శేఖర్, ఏపీఎస్ఐఆర్డీ ఉ పీఆర్ కమిషనర్ శ్రీ ముత్యాల రాజు రేవు, పంచాయతీ రాజ్ ఉ గ్రామీణాభివృద్ధి కమిషనర్ మరియు డైరెక్టర్ శ్రీ వి.ఆర్. కృష్ణ తేజ మైలవరపు, అదనపు కమిషనర్ (పీఆర్) డా. ఎం. సుధాకర్ రావు, తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. వీరంతా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, గ్రామ సభలను శక్తివంతం చేయడంలో, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజన సమాజాల హక్కులు, సముదాయ వనరులు, సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించడంలో పెసా చట్టం పాత్రను వివరించారు.

పెసా రన్ అనంతరం, పెసా మహోత్సవాన్ని అధికారికంగా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ముక్తా శేఖర్, ఆర్థిక సలహాదారు డా. బిజయ్ కుమార్ బెహెరా, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పంచాయతీ రాజ్ ఉ గ్రామీణాభివృద్ధి కమిషనర్ మరియు డైరెక్టర్ శ్రీ వి.ఆర్. కృష్ణ తేజ మైలవరపు ప్రారంభించారు. అనంతరం రోజంతా పలు కార్యక్రమాలు నిర్వహించారు. క్రాఫ్ట్ బజార్, ఫుడ్ ఫెస్టివల్‌తో కూడిన ప్రదర్శన స్టాళ్లు గిరిజన హస్తకళలు, స్థానిక వంటకాలను



ప్రదర్శించాయి. కబడ్డీ, విలువిద్య పోటీలు నిర్వహించగా, కబడ్డీ సెమీఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి.

మధ్యాహ్నం నుంచి వివిధ పెసా రాష్ట్రాల బృందాలతో నిర్వహించిన గిరిజన డెమో క్రీడలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

చోలో, యేడు పెంకులాట, గేడి దౌడ్, రస కాశి, ఉప్పన్న బరెలు, పిథూల్, సికోర్, మల్ల ఖాంబ, చక్కీ ఖేల్ వంటి సంప్రదాయ ఆటలు ప్రదర్శిస్తూ, గిరిజనుల క్రీడా వారసత్వాన్ని ప్రదర్శించాయి. అదే సమయంలో, అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలోని 10 పెసా గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల బలోపేతం, భూముల అక్రమ ఆక్రమణనల నివారణ, అటవీ ఉత్పత్తుల యాజమాన్యం, స్వల్ప స్థాయి ఖనిజాలపై నియంత్రణ, సముదాయ వనరులు, చిన్న నీటి వనరుల నిర్వహణ, మత్తు పదార్థాలు, మనీ లెండింగ్‌పై నియంత్రణ వంటి అంశాలతో పాటుగా ప్రాచీన గిరిజన ఆచార, సంప్రదాయాలు, సాంస్కృతిక గుర్తింపు పరిరక్షణ వంటి అంశాలపై చర్చలు జరిపారు. ఈ ఉత్సవాలు బుధవారం (డిసెంబర్ 24) 'పెసా డే' ముగింపు వేడుకలతో ముగియనున్నాయి. రెండో రోజున సాంకేతిక సదస్సులు, గిరిజన కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

# రూ.47 లక్షల కోట్లకు పైగా ప్రత్యక్ష ప్రయోజన బదిలీ... పాలనలో పారదర్శకతకు నిదర్శనం: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ (డాక్టర్) సికందర్ కుమార్ రచించిన "మోదీ యుగంలో భారత్ ఆర్థిక సాధికారత" అనే పుస్తకాన్ని భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు ఆయన నివాసంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ పుస్తకం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత, సమర్థవంతమైన నాయకత్వం, దేశంలో అమలవుతున్న విప్లవాత్మక ఆర్థిక విధానాలకు ఒక శక్తిమంతమైన నిదర్శనమని కొనియాడారు.

గత దశాబ్ద కాలంలో భారత్ అద్భుతమైన ఆర్థిక మార్పులను చూసిందని, దీనివల్ల దేశవ్యాప్తంగా ఆత్మవిశ్వాసం పెరిగిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అలాగే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని ఆయన అన్నారు.

ఈ పుస్తకం దివాలా చట్టాలు, డిజిటల్ పాలన, పారదర్శక బ్యాంకింగ్ వ్యవస్థలు వంటి ప్రధాన నిర్మాణాత్మక సంస్కరణలను విశదీకరిస్తుందని తెలిపారు. ఇవి కేవలం విధానపరమైన నిర్ణయాలు మాత్రమే కాకుండా, దశాబ్దాలుగా పేరుకుపోయిన అసమర్థతను, అవినీతిని నిర్మూలించేందుకు తీసుకున్న సాహసోపేతమైన అడుగులని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆశయమైన "కనిష్ట ప్రభుత్వం, గరిష్ట పాలన" ఇప్పుడు సమర్థత, క్రమశిక్షణతో కూడిన కార్యరూప నమూనాగా అభివృద్ధి చెందిందని అన్నారు.

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంద శాతం లబ్ధిదారులకే అందాలన్నది ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రధాన లక్ష్యమని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. (జన్ ధన్, ఆధార్, మొబైల్) జామ్ త్రయం ద్వారా ప్రత్యక్ష లబ్ధి బదిలీలతో లీకేజీలు తగ్గి, ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరిగిందని అన్నారు. ఇప్పటివరకు సుమారు రూ. 47 లక్షల కోట్లకు పైగా నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసినట్లు తెలిపారు. ఇది పాలనా విభాగంలో ఒక గొప్ప విప్లవమని ఉపరాష్ట్రపతి వెల్లడించారు.

ఈ యుగంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) మరో చరిత్రాత్మక మైలురాయి అని ఉపరాష్ట్రపతి అభివర్ణించారు. ఇది పన్నుల వ్యవస్థను సరళీకృతం చేసిందని, దీనివల్ల భారత్ ఏకీకృత జాతీయ మార్కెట్‌గా మారిందని పేర్కొన్నారు. ఇది పన్ను నిబంధనల అమలును మెరుగుపరచడమే కాకుండా, సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేసిందని ఆయన అన్నారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను తొలగించడం వల్ల సరుకు రవాణా సులభతరమైందని, దీనివల్ల లక్షలాది పని గంటలు, ఇంధనం ఆదా అయ్యాయని వివరించారు. స్వతంత్ర భారత చరిత్రలో చేపట్టిన అతి పెద్ద ఆర్థిక సంస్కరణల్లో ఒకటిగా జీఎస్టీ గుర్తింపు పొందిందని ఆయన కొనియాడారు.

సమ్మిళిత విధానంపై కేంద్రీకరించిన బలమైన దృష్టి వల్ల భారతదేశ ఆర్థిక సాధికారత సాధ్యమైందని ఉపరాష్ట్రపతి అన్నారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, యూపీఐ వేగవంతమైన విస్తరణ వవంటి కార్యక్రమాలు పౌరులు, పారిశ్రామికవేత్తలు, చిన్న వ్యాపారాలకు ఆర్థిక సాధికారత కల్పించాయని ఉపరాష్ట్రపతి అన్నారు.

ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా 'ఆత్మ నిర్భర్ భారత్' దేశాన్ని ఇతర దేశాలపై ఆధారపడే స్థితి నుంచి స్వశక్తితో ఎదిగేలా మార్చిందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. అదే సమయంలో ప్రపంచ సరఫరా వ్యవస్థలో దేశాన్ని నమ్మకమైన భాగస్వామిగా నిలిపిందని ఆయన అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ అనే విస్తృత ఆకాంక్షకు అనుగుణంగా సాగుతోందని, ఇందులో ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, పర్యావరణ స్థిరత్వం, సాంకేతిక పురోగతి సమతుల్యంగా ఉంటాయని ఆయన తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ విధానపరమైన స్తబ్దత నుంచి ఉద్దేశపూర్వక పాలన వైపు.. పేదరికం అనే ఆలోచన విధానం నుంచి సమృద్ధి అనే లక్ష్యం దిశగా ప్రయాణం సాగుతోందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడే స్థితి నుంచి ఆత్మనిర్భరత వైపు ముందడుగు వేసిందని తెలిపారు. వికసిత భారత్ ఏ2047 సాధన దిశగా సాగుతున్న ఈ ప్రయాణంలో ఆత్మవిశ్వాసం కలిగిన, సామర్థ్యం, కరుణతో కూడిన నవ భారతాన్ని ఒక పండగలా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

# నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవు

**-పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ హెచ్చరిక**

హైదరాబాద్ డిసెంబర్ 25 (వేక్స్ ప్రెస్ న్యూస్);: నూతన సంవత్సర వేడుకల్లో హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ తెలిపారు. నేటి నుంచి హైదరాబాద్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..డిసెంబరు 31 రాత్రి హైదరాబాద్ లోని 100 ప్రాంతాల్లోని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు జరుగుతాయని, తనిఖీల్లో పట్టుబడితే వాహనాలు సీజ్, రూ.10 వేలు జరిమానా ఉంటుందని సజ్జనార్ హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే 6 నెలల జైలు శిక్ష విధించబడుతుందని, తనిఖీల కోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. పబ్‌లు, త్రీస్టార్, ఆపై హోటళ్లలో అర్ధరాత్రి ఒంటిగంట వరకే అనుమతని.. మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యజమానులదే బాధ్యతని సూచించారు. రద్దీ ప్రాంతాలు, పార్టీ వెన్యూలు, జంక్షన్లో మఫ్టీలో 15 షీ టీమ్స్ ఏర్పాటు చేశామని సిపి సజ్జనార్ పేర్కొన్నారు.

# వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనం

**-ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది**

**-రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో.. : సిఎం రేవంత్ రెడ్డి**



నారాయణపేట (కోస్గి) డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ప్రతి ఇంటికి రేషన్ కార్డు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా కోస్గిలో సిఎం పర్యటించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సర్పంచ్‌లు ఇంటింటికీ వెళ్లి రేషన్ కార్డు రాని వారి పేర్లు రాసుకోవాలని సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం రాని పేదల పేర్లు రాసుకోవాలని.. రైతు భరోసా అందని రైతుల వివరాలు సేకరించాలని అన్నారు. రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కోటి మందికి ఇందిరమ్మ చీరలు.. నా ఆడబిడ్డలకు సారెగా ఇస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలకు టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కెసిఆర్ సిఎం అయినా.. కొడంగల్‌కు నీళ్లు రానివ్వలేదు. పాలమూరు, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు.. ఒక్క ఎకరాకు నీళు ఇవ్వలేదు. పదేళ్లలో కాంట్రాక్టర్లకు రూ.1.83 లక్షల కోట్ల బిల్లులు మాత్రం చెల్లించారు. కమిషన్ల రూపంలో రూ.వేల కోట్లు కెసిఆర్ కుటుంబం పొందింది. చెప్పులు లేకుండా తిరిగిన వాళ్లకు బిఆర్ఎస్ పాలనలో బెంజ్ కార్లు వచ్చాయి. మొత్తం రూ.8 లక్షల కోట్ల అప్పు మిగిల్చి పోయారు. ఒకరికి ఎర్రవల్లిలో వెయ్యి ఎకరాల ఫాంహౌస్ వచ్చింది. మరొకరికి జన్వాడలో వందెకరాల ఫాంహౌస్ వచ్చింది. కెసిఆర్ అల్లుడికి మొయినాబాద్‌లో ఫాంహౌస్ వచ్చింది. తెలంగాణలో కెసిఆర్ కుటుంబం మాత్రం బాగుపడింది. కెసిఆర్ కుటుంబానికి రూ.వేల కోట్ల వ్యాపారాలు వచ్చాయి" అని బిఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో రేవంత్ విమర్శలు చేశారు. తాను ఉన్నంతకాలం కెసిఆర్‌కు అధికారం దక్కనివ్వనని సిఎం రేవంత్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఉపఎన్నికలు.. అన్నింట్లోనూ ఓడించామని. ఇన్నిసార్లు ఓడించినా.. ఇంకా వాళ్లదే పై చేయి అంటారా అని ప్రశ్నించారు. 2029లో అధికారం ముమ్మాటికీ కాంగ్రెస్‌దే అని ధీమా వ్యక్తం చేశారు. కొడంగల్ బిడ్డగా ఇదే తన శపథం అని పేర్కొన్నారు.

# కాబోయే ప్రధాని ప్రియాంక గాంధీ !...

న్యూఢిల్లీ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వరుస ఓటములతో రాహుల్ గాంధీ పై కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయిందని ఇప్పటికే బీజేపీ ఆరోపిస్తోంది కాగా, మంగళవారం రాబర్ట్ వాద్రా తన భార్య కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఎప్పటికైనా ప్రధాని అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేయడంతో తాజా చర్చకు తెరలేచింది. ఇందిరా గాంధీ మాదిరిగా పోలికలు ఉన్న ప్రియాంకను ప్రధానిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారని, ఇది కాలమే నిర్ణయించాలని రాబర్ట్ వాద్రా అన్నారు. ప్రియాంక తన నాన్నమ్మ మాదిరిగా బలమైన ప్రధానిగా నిరూపించుకుంటారని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా రాబర్ట్ వాద్రా ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.రాజకీయాల్లో ప్రియాంకకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ఈ దేశంలో క్షేత్రస్థాయిలో అవసరమైన మార్పులు తీసుకురాగలదని తాను భావిస్తున్నట్లు రాబర్ట్ వాద్రా పేర్కొన్నారు.

ప్రియాంక తన బామ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీ, సోనియా, సోదరుడు రాహుల్ గాంధీ నుంచి చాలా నేర్చుకుందని తాను భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలలో ఆమె గుర్తింపు పొందారు. ఆమె ఏం మాట్లాడినా గుండె లోతులనుంచి సూటిగా మాట్లాడుతుంది. ప్రజలు ఆమె మాటలను ఇష్టపడుతున్నారని వాద్రా అన్నారు.

# అంతర్రాష్ట్ర చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు

**గుజరాత్ నుంచి పసిపిల్లలను అక్రమంగా తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాల ప్రాంతాల్లో లక్షల రూపాయలకు విక్రయం**

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సైబరాబాద్ పోలీసులు అంతర్రాష్ట్ర చిన్నారుల అక్రమ రవాణా ముఠా గుట్టురట్టు చేశారు. గుజరాత్ నుంచి పసిపిల్లలను అక్రమంగా తీసుకొచ్చి హైదరాబాద్, మంచిర్యాల ప్రాంతాల్లో లక్షల రూపాయలకు విక్రయిస్తున్న ముఠా సభ్యులను గుర్తించి అరెస్ట్ చేశారు. సైబరాబాద్ స్పెషల్ పోలీస్ టీమ్స్.. గుజరాత్‌కు చెందిన ఏజెంట్లతో సంప్రదింపులు జరుపుతూ ఈ అక్రమ రవాణా వ్యవహారాన్ని గుర్తించారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో నిందితులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి పసిపిల్లలను రక్షించి సురక్షిత కేంద్రాలకు తరలించారు. ఈ వ్యవహారంలో కేసు నమోదుచేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ముఠాకు మరిన్ని లింకులు ఉన్నాయనే అనుమానంతో గుజరాత్ పోలీసులతో సమన్వయం చేస్తూ విచారణ చేపట్టారు. చిన్నారుల అక్రమ రవాణాకు సంబంధించి ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 100 లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# జనవరి 8న ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల చలో విజయవాడ

**-విద్యుత్ ఉద్యోగుల సంఘం 20వ రాష్ట్ర మహాసభ**



హైదరాబాద్ జనవరి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఆంధ్ర ప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం 20వ రాష్ట్ర మహాసభ సందర్భంగా చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జీకే వీరభద్రయ్య ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణ లు తెలిపారు ఈ మేరకు విద్యానగర్ లోని బీసీ భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ బీసీ విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం వీరభద్రయ్య మాట్లాడుతూ జనవరి 8వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆర్ కృష్ణయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ సవిత తో పాటు విశిష్ట అతిథులుగా విద్యుత్ శాఖ చీఫ్ సెక్రటరీ కె విజయ ఆనంద్, ఏపీ జెన్కో ఎండి ఎస్ నాగలక్ష్మి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి సూర్య సాయి ప్రవీణ్, ఏపీ డి సి ఎల్ ఎండి పృథ్వీతేజ్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎండి శివశంకర్ లోతేటి, ఏపీ సి పి డి సి ఎల్ ఎం డి పి పుల్లారెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం శ్రీధర్, డిప్యూటీ సెక్రటరీ జి చిన్న బాబు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీల వెంకటేష్, రాందేవ్,నికిల్,రాజేందర్,రామకోటి పాల్గొన్నారు

# ఆడుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నయ్ : హరీశ్‌రావు

సిద్దిపేట డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స);: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపైన, సీఎం రేవంత్‌రెడ్డి తీరుపైన నిప్పులు చెరిగారు.హరీశ్‌రావు ఇంకా ఏమన్నారంటే.. 'కాంగ్రెసోళ్లు ఒక్కటన్న మంచి పని చేసిండ్రా. కానీ వందల కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలు పెట్టిండు రేవంత్‌రెడ్డి. ఎవరికి పనికొస్తయ్ ఆ అందాల పోటీలు. వందల కోట్లు ఖర్చు పెట్టి ఫుట్‌బాల్ ఆడుతడు రేవంత్ రెడ్డి. నువ్వు ఫుట్‌బాల్ ఆడితే మాకేం వస్తది. నిన్ను ఫుట్ బాల్ ఆడే రోజులు దగ్గర్లనే ఉన్నయ్ రేవంత్‌రెడ్డీ. నువ్వు ఫుట్‌బాల్ ఆడుడు కాదు, నిన్ను ఫుట్‌బాల్ ఆడుతరు తెలంగాణ ప్రజలు. సింగరేణి పైసలు రూ.10 కోట్లు, సీఎస్ఆర్ పైసలు రూ.100 కోట్లు, గవర్నమెంట్ పైసలు రూ.5 కోట్లతోని స్టేడియంగట్టి ఈయన ఫుట్‌బాల్ ఆడుతడు. ఎవనిగ్గావలె ఈయన ఆట' అని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ హయాంలో సింగరేణి పైసలతోని స్కూళ్లు కట్టినం. కాలేజీలు గట్టినం. పిల్లల చదువుల కోసం ఆలోచన చేసినం. ఇయ్యాల రేవంత్‌రెడ్డి ఖర్చుచేసిన ఆ డబ్బులుంటే కోటి రూపాయలకొక స్కూల్ కట్టొచ్చు. రోడ్లు వేయించొచ్చు. నువ్వు ఫుట్‌బాల్ కోసం ఖర్చు పెట్టుడు ఏంది..? నువ్వు ఫుట్ బాల్ ఆడుతందుకు వందల కోట్లు ఖర్చు పెడితే మా పిల్లలకు ఏమొస్తది..? మా ప్రజలకు ఏమొస్తది..? నీకు అందాల పోటీల మీదున్న ప్రేమ, ఫుట్‌బాల్ మీదున్న ప్రేమ మా రైతులకు ఎరువులు సరఫరా చేయడంపైన లేకపాయే' అని విమర్శించారు. 'మొన్నటిదాకా రైతులు వానల తడుసుకుంట యూరియా కోసం లైన్‌ల నిబడ్డరు. ఇప్పుడేమో యాప్‌లు, మ్యాప్‌లు అంటున్నరు. ఎవనికి గావాలె ఆ యాప్‌లు, మ్యాప్‌లు. కేసీఆర్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేసి నాలుగు బస్తాల యూరియా తెమ్మంటే తెచ్చి ఇంటిదగ్గర ఏసెటోళ్లు. ఇప్పుడు పొద్దుగాల్నే లేసి సద్దిగట్టుకుని వచ్చి లైన్‌ల నిలబడే గోస ఏంది..? పంట పండిస్తందుకు నీళ్లు, కరెంటు, ఎరువులు గావాలె. కానీ రేవంత్‌రెడ్డి యాప్‌లు, మ్యాప్‌లు అంటున్నడు. బీఆర్ఎస్ టైమ్‌ల చార్జీలు లేకుండా ఊళ్లల్లకే తెచ్చి ఎరువులు ఇచ్చినం. ఇప్పుడెందుకు అయితలేదు' అని ప్రశ్నించారు.

# రాజకీయంగా నైతిక విలువలకు కట్టుబడిన గొప్ప వ్యక్తీ వాజ్‌పేయి

**– బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్**

**– దేశవ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో దీపోత్సవం కార్యక్రమాలు**

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మన దేశానికి స్ఫూర్తిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి గారి 101వ జయంతి. ఈ గొప్ప సందర్భాన్ని పురస్కరించుకుని, ఈరోజు దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో దీపోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణలో కూడా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ పాల్గొన్నారు. అదేవిధంగా బిజెపి తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. కాసం వెంకటేశ్వర్లు , పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు , పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఓ.ఎస్. రెడ్డి , సీనియర్ నాయకురాలు బంగారు శృతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా..బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101 జయంతిని పురస్కరించుకొని ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దీపోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిం చాం. రాష్ట్రంలోని అన్ని జిల్లా బిజెపి కార్యాలయాల్లో కూడా దీపోత్సవం జరుపుకుంటు న్నామన్నారు. పార్లమెంటులో ఒక్క ఓటుతో ప్రభుత్వం కోల్పోతుందని తెలిసినా, ఇతర పార్టీలకు చెందిన ఎంపీలు కూడా మద్దతు తెలిపేం దుకు సిద్ధంగా ఉన్నా.. వాజ్‌పేయి రాజకీయంగా నైతిక విలువలకు కట్టుబడి ప్రభుత్వాన్ని తృణప్రాయంగా వదులుకున్నారు. ఒక్క ఓటుతో ప్రభుత్వాన్ని కోల్పోవడం జరిగింది. మళ్లీ నాలుగున్నర సంవత్సరాల తర్వాత ప్రజల్లోకి వెళ్లి ప్రజల మన్ననలతో ప్రధాన మంత్రి అయ్యారు. రాజకీయాలకు అతీతంగా వాజ్ పేయి పాటించిన రాజకీయ విలువల ంటే అందరికి గౌరవం. ప్రత్యేకం గా రాజకీయాల్లో ఉన్న నాయ కులు, ఎదుగుతున్న యువకులు, కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు.. వాజ్‌పేయి వితాన్ని, వారి ఆలోచనలను ప్రేరణగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.వాజ్ పేయి మూడు సార్లు ప్రధానమంత్రిగా పనిచేసిన వాజ్‌పేయి (1996 - 13 రోజులు, 1998?99, 1999–2004), దేశ ఆర్థిక వ్యవస్థను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారతదేశ స్వరూపాన్నే మార్చేలా నిర్ణయాలు తీసుకు న్నారన్నా రు.దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నత స్థాయికి చేరింది. భారతదేశ స్వరూపాన్ని మార్చే కీలక నిర్ణయాలు తీసుకున్నారు.జాతీయ రహదారుల అభివృద్ధి, టెలికాం విప్లవం, కొత్త ఎయిర్‌పోర్టులు, సీ పోర్టులు– ఇవన్నీ ఆధునిక భారతదేశ అభివృద్ధిలో ఆయన స్ఫూర్తితో మైలురాళ్లుగా నిలిచా యన్నారు. వాజ్‌పేయి పాలనలో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగవంతమైంది. స్వర్ణచతుర్భుజి ప్రాజెక్టు చేపట్టి జాతీయ రహదారుల ద్వా రా అన్ని రాష్ట్రాలను అనుసంధానం

# ఎయిర్ ప్యూరిఫయర్‌పై జీఎస్టీ తగ్గించండి. ప్రభుత్వాన్ని కోరిన ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం ఉన్న విషయం తెలిసిందే. అయితే ఎయిర్ ప్యూరిఫయర్‌లపై జీఎస్టీ తగ్గించకపోవడం పట్ల ఢిల్లీ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. వాయు నాణ్యతను దృష్టిలో పెట్టుకుని, దానిని ఎమర్జెన్సీగా భావించి ఎయిర్ ప్యూరిఫయర్లపై పన్నులు తగ్గించాలని కోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు చేపట్టింది. ఎయిర్ ప్యూరిఫయర్లను మెడికల్ డివైస్‌లుగాభావించి, వాటిపై ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి చేర్చాలని కోర్టులో పిల్ వేశారు.అయితే ఈ అంశంలో ఏమీ చేయలేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి కావాలని, కానీ అధికారులు నాణ్యమైన గాలిని అందివ్వలేకపోతున్నట్లు ధర్మాసనం పేర్కొన్నది. ప్రతి రోజు మనిషి సగటున 21వేల సార్లు శ్వాస పీల్చుకుంటారని అంటే అన్ని సార్లు వాయువు పీలిస్తే దాని వల్ల ఎంత హాని జరుగుతుందో అంచనా వేసుకోవాలన్నారు. కపిల్ మదన్ అనే వ్యక్తి ఈ పిటీషన్ వేశారు. తీవ్ర సంక్షోభం వేళ ఎయిర్ ప్యూరిఫయర్లను లగ్జరీ ఐటమ్‌లుగా భావించవద్దు అన్నారు.

# రోగాలకు మూలకారణం జున్నువులేనా..

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ఫిలడెల్ఫియాలోని ఒక వైద్య సంస్థలో ఒక అధ్యయనం జరిగింది. ఒక యువ వైద్యుడు గుడ్ల వల్ల నిజంగా హాని జరుగుతుందా కొలెస్ట్రాల్ లెవెల్ లో పెరుగుతాయా అని ఓ ప్రయోగం చేశాడు. అనేక వారాలపాటు ప్రతిరోజూ ఒక 4 నుంచి 6 గుడ్లు తిని ప్రయోగాలు చేశాడు. కొన్నాళ్ల తర్వాత లిపిడ్ ప్రొఫైల్ ను ల్యాబ్లో పరిశీలించాడు అతనికి ఆశ్చర్యం కలిగింది. ల్యాబ్ ఫలితాలు అతని హెచ్‌డిఎల్ పెరగడంతో పాటు కొలెస్ట్రాల్, ఎల్‌డిఎల్ వాస్తవానికి తగ్గినట్లు చూపించాయి. మనం ఒకప్పుడు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుఅవుతుంది. ఇప్పుడు ఒప్పు అన్నది కొన్నాళ్ళు కు తప్పు అవుతుంది.


మరి ఇలా ఎందుకు ఫలితాలు రివర్స్ అవుతాయి.. కొన్ని ఆహారాలు, హైపర్ కొలెస్ట్రాల్ ప్రమాదాల గురించి చేసిన అధ్యయనాలు కొంత కాలానికి తిరగబడ్డాయి. కొబ్బరి నూనె, రొయ్యలు, షెల్ ఫిష్, గుడ్లు, కొవ్వు మాంసాలను ఉపయోగించకూడదని 25 సంవత్సరాల క్రితం సలహా బోర్డు హెచ్చరించింది.

# యూరియా కోసం రైతు వేదిక వద్ద బారులు తీరిన రైతులు



నర్సింహులపేట, డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) యాసంగి సీజన్ ఆరంభంలోనే రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వద్ద అన్నదాతలు బయల్దేరారు. నిన్న యూరియా కోసం రైతు వేదిక వద్ద బారులు తీరిన రైతులకు బస్తాలు ఇవ్వకపోవడంతో అధికారులతో గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఇవాళ పీఏసీఎస్‌కు యూరియా బస్తాలు వచ్చాయనే సమాచారం తెలియడంతో రైతులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కానీ ఏవోలు అందుబాటులో లేకపోవడంతో యూరియా స్టాక్‌పై సమాధానం చెప్పేవారు లేక ఇబ్బంది పడ్డారు.ఇక యూరియా బస్తాల కోసం భారీగా వచ్చిన రైతులు పీఏసీఎస్ ముందు భారీగా క్యూ కట్టారు. ఈ క్రమంలో రైతుల మధ్య తోపులాట జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. మొక్కజొన్న సాగు చేస్తున్న అన్నదాతల అవసరాలకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

# నవాబ్ బహదూర్ యార్ జంగ్ వర్ధంతి వేడుకలకు హాజరైన గులాం అహ్మద్



కరీంనగర్, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి) ఏఐఎంఐఎం వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాయిదే-ఈ-మిల్లత్ నవాబ్ బహదూర్ యార్ జంగ్ 82వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయం దారుస్సలాంలో నిర్వహించిన ఖురాన్ ఖానీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ..ముస్లింల రాజకీయ అభివృద్ధి కోసం నవాబ్ బహద్దూర్ యార్ జంగ్ ఆనాడు గ్రహించి ఎంఐఎం పార్టీని స్థాపించారని చెప్పారు. ఆనాడు ఉన్నత లక్ష్యంతో స్థాపించిన ఎంఐఎం పార్టీ నేడు ఇంతింతై వటుడింతై బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ వైసీల నాయకత్వంలో దేశవ్యాప్తంగా విస్తరించిందని పేర్కొన్నారు. పీడిత తాడిత వర్గాల కోసం దళితులు ముస్లింల అభ్యున్నతి కోసం ఎంఐఎం పార్టీ ఆవిర్భవించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా ఎంఐఎం పార్టీ బలోపేతం అయిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగరవేసేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందన్నారు.

# టీం వెలిచాల ఆధ్వర్యంలో రక్తదానం




కరీంనగర్, డిసెంబర్ 25:కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాలరాజేందర్ రావు జన్మదినం సందర్భంగా టీం వెలిచాల ఆధ్వర్యంలో కొత్తపల్లిలోని ప్రజా భవన్లో రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నిత్యం నిరుపేదల సంక్షేమం కోసం పాటు పడే వెలిచాల నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, పంచాయతీ ఎన్నికల్లో 20 గ్రామపంచాయతీలకు గాను 11 స్థానాలు గెలిపించి సత్తా చాటారని కొనియాడారు. రక్తదానం చేసిన వారిలో అనంతుల రమేశ్,గుమ్మడి రాజ్ కుమార్,కొండ పర్శరాం,మూల రవీందర్ రెడ్డి,విూసాల శంకర్,లింగంపల్లి శ్రావణ్,తాంద్ర శంకర్ బాబు,శనిగరపు సంతోష్, లక్ష్మణ్ రాజు ,తడ్కపెల్లి రవీందర్,పారుపల్లి వినోద్,ఆకుల ఉదయ్ .బోనాల అశోక్,కాసారపు కిరణ్ కుమార్,పంజాల కృపాసాగర్ తదితరులు ఉన్నారు.



## ఏఎస్పిని మర్యాదపూర్వకంగా ఏపీపీ అవధూత రజినీకాంత్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 25:నేటినిజం (ప్రతినిధి): వేములవాడ సబ్ డివిజన్ ఏఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రుత్విక్ సాయి ని బుధవారం సబ్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవధూత రజినీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ పై నిషేధం

### యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం

ఢాకా డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాగ్రహానికి జడిసి దేశం విడిచి పారిపోయిన పదవీచ్యుత ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ పై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. ఈ సందర్భంగా రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

# అధికారం లేదా పదవి కంటే నేను పార్టీ కార్యకర్తగానే ఉండాలనుకుంటున్నాను

### - ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు

బెంగళూర్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం, పదవుల కంటే పార్టీ కార్యకర్తగా ఉండటమే తనకు ఎంతో విలువనిస్తుందన్నారు. 'అధికారం లేదా పదవి కంటే నేను పార్టీ కార్యకర్తగానే ఉండాలను కుంటున్నాను. అది నాకు శాశ్వతం. అలా ఉండటమే నాకు ఇష్టం. నేను 1980 నుంచి పార్టీ కార్యకర్తగానే ఉన్నాను. గత 45 ఏండ్లుగా నిరంతరం పార్టీ కోసమే కష్టపడి పనిచేస్తున్నాను' అని అన్నారు.

# శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో ఉదయం మంచినీరు త్రాగటం ఎంతో మేలు



హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);మన శరీరానికి నీరు చాలా అవసరం. శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరిగేలా చేయడంలో, శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో, రక్తప్రసరణను మెరుగుపర చడంలో, జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో నీరు మనకు సహాయపడుతుంది. రాత్రి చాలా సమయం నిద్రించడం వల్ల శరీరంలో నీటిశాతం తగ్గుతుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడుతుంది. కనుక ఉదయం లేవగానే నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటిశాతం పెరుగుతుంది. దీంతో శరీర విధులు సక్రమంగా జరుగుతాయి. ఉదయం నీటిని తాగడం వల్ల శరీరంలో జీవక్రియల వేగం 30 శాతం వరకు పెరుగుతుంది. జీవక్రియల వేగం పెరగడం వల్ల క్యాలరీలు ఎక్కువగా ఖర్చు చేయబడతాయి. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. మనం నిద్రించిన తరువాత మన శరీరంలో డీటాక్సిఫికేషన్ ప్రక్రియ జరుగుతుంది. ఈ సమయంలో మన శరీరంలో వ్యర్థాలు ఎక్కువగా ఉంటాయి. ఉదయం నీటిని తాగడం వల్ల ఈ వ్యర్థాలు అన్నీ కూడా బయటకు వెళ్లిపోతాయి. అంతేకాకుండా మూత్రపిండాల పనితీరు కూడా పెరుగుతుంది. రోజుకు కనీసం 4 నుండి 5 లీటర్ల నీటిని తప్పకుండా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే మనలో చాలా మంది ఉదయం నిద్రలేచిన తరువాత టీ, కాఫీ లను తాగుతూ ఉంటారు. వాటికి బదులుగా ఉదయం పూట నీటిని తాగడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వారు చెబుతున్నారు. ఉదయం పూట నీటిని తీసుకోవడం వల్ల జీవక్రియల వేగం పెరుగుతుంది. మన శరీర ఆరోగ్యవిషయంలో మనం గణనీయ మార్పులను చూడవచ్చని వారు అంటున్నారు. ఉదయం పూట నీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు కలుగుతుందని వారు అంటున్నారు.

**జీవక్రియల వేగం..**

ఇక ఉదయం నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు కదలికలు పెరుగుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం సమస్య తగ్గుతుంది. జీర్ణాశయం ఆరోగ్యంగా తయారవుతుంది. దీంతో మనం తీసుకునే ఆహారంలో ఉండే పోషకాలు శరీరానికి చక్కగా అందుతాయి. ఉదయం నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉంటుంది. చర్మానికి రక్తప్రసరణ పెరగడం వల్ల వ్యర్థాలు తొలగిపోతాయి. చర్మానికి కావల్సిన పోషకాలు చక్కగా అందుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా తయారవుతుంది. ముడతలు, మొటిమలు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. మెదడు పనితీరుకు నీరు చాలా అవసరం. డీహైడ్రేషన్ కారణంగా మెదడు అభిజ్ఞా పనితీరు తగ్గుతుంది. కనుక ఉదయం లేవగానే నీటిని తాగడం వల్ల ఏకాగ్రత, చురుకుదనం పెరుగుతాయి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. రోజంతా సానుకూలంగా ఉంటుంది.

**రోగ నిరోధక శక్తికి..**

ఉదయం పూట నీటిని తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నీటిని తాగడం వల్ల శరీరంలో వ్యర్థాలు, విషాలు తొలగిపోతాయి. దీంతో రోగనిరోధక శక్తి పెరిగి ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. శరీరంలో డీహైడ్రేషన్ అలసట మానసిక మార్పులకు దారి తీస్తుంది. నీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గి మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీంతో రోజ ంతా ఉత్సాహంగా ఉండవచ్చు. నీటిని తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. నీరు సహజంగానే ఆకలిని అణచివేస్తుంది. అతిగా, ఎక్కువగా తినే వారు భోజనానికి ముందు నీటిని తాగడం వల్ల ఆహారాన్ని తక్కువగా తీసుకుం టారు. దీంతో శరీర బరువు అదుపులో ఉంటుంది. నీటిని తాగడం వల్ల రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. శరీరానికి కావల్సిన ఆక్సిజన్, పోషకాలు చక్కగా అందుతాయి. ఈ విధంగా ఉదయం పూట నీటిని తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. ఉదయం పూట టీ, కాఫీలకు బదులుగా నీటిని తాగడం అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు.

# స్వగ్రామాభివృద్ధికి సహకారం అందిస్తా..

### -గ్రామానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయిస్తా..
### --పద్మనాభస్వామి ఆలయ నిర్మాణానికి సహకరిస్తా...
### --నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్

కరీంనగర్, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి) తాను పుట్టిన స్వగ్రామం పాత నుస్తులాపూర్ తో పాటుగా ఇందిరానగర్, రామక్రిష్ణ కాలనీ గ్రామాలకు తనవంతుగా సహకారం అందిస్తూ, అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని నార్కోటిక్స్ ఎస్పీ (ఈగల్ టీం) రావుల గిరిధర్ తెలిపారు. తన సతీమణి చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ అపర్ణ తో కలిసి నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామం రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతపద్మనాభస్వామి ఆలయ స్థలాన్ని, అసంపూర్తిగా ఉన్న ఆలయ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేత, స్థానిక నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలక వర్గంతోపాటు గ్రామస్తులందరూ సహకారం అందించాలని కోరారు. రాజీవ్ రహదారి పక్కనే ఉన్న ఆలయ స్థలంలో అనంతపద్మనాభ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులందరితోపాటు తాను కూడా దాతల సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.ఆలయ స్థలానికి సంబంధించిన అన్నీ పత్రాలను ఎండోమెంట్ ఆఫీసులో సమర్పించి అనుమతులు తీసుకుని పనులు ప్రారంభించేందుకు



ఏర్పాట్లు చేసుకుందామని గ్రామస్తులతో పేర్కొన్నారు. తిరువనంతపురంలో మాదిరిగా ఆలయ నిర్మాణం చేపడితే భాగుంటుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.విలువైన ఆలయ స్థలం అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. తాను నుస్తులాపూర్, రామకృష్ణకాలనీ గ్రామాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకారం అందిస్తానని సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. గ్రామాల్లో ఇంటింటా సోలార్ పవర్, ఇంకుడు గుంతలు, వర్మీకంపోస్టు ఎరువుల తయారీకి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్వేత-ప్రణీత్ రెడ్డి తోపాటు వార్డు సభ్యులను ఎస్పీ దంపతులు సన్మానించారు. అనంతరం ఎస్పీ దంపతులను సర్పంచ్, వార్డు సభ్యులు, పలువురు న్యాయవాదులు, గ్రామస్తులు సన్మానించారు. ఆయన వెంట సర్పంచ్ తోపాటు మాజీ సర్పంచ్ లు రావుల రమేష్,గుజ్జుల రవీంధర రెడ్డి, కిన్నెర సారయ్య, నాయకులు సుగుర్తి జగదీశ్వరా చారి, కొమ్మెర మల్లారెడ్డి,దావు సంపత్ రెడ్డి,రావుల జీవన్,వేల్పుల ఓదయ్య,దావు శ్రీనివాస రెడ్డి,ఎదులాపురం సత్యం,నూనె సురేష్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి,బాలస్వామి,శేఖర్ రెడ్డి, బోల్ల శంకర్, న్యాయవాదులు గుజ్జ నతీష్,కటకం శ్రవణ్ కుమార్,సిరికొండ శ్రీధర్ రావు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పెండోట అనంతచారి, కొండపాక ప్రభాకర్, కర్ణకంటి తిరుపతి, సుగుర్తి బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.స్వగ్రామ పర్యటన కు వచ్చిన ఎస్పీ ని స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులది అర్భాటమే

## -చేసింది ఏమి లేదు

### బీఆర్ఎస్ హయాంలో మంజూరైన పనులకే మళ్లి జీవోలు



నిజామాబాద్,డిసెంబర్ 25:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో భీంగల్ పట్టణానికి చేసిందేమీ లేదని, రెండేండ్లలో తట్టేడు మన్ను కూడా పోయలేదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోదిరే నర్సయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నాల భగత్ విమర్శించారు. ఇవాళ భీంగల్ పట్టణంలోని ఎల్జే ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. 2013 వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న వేముల ప్రశాంత్ రెడ్డి మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తరువాత 8 ఆగస్ట్ 2023న పట్టణంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లతో జీవో ను అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విడుదల చేయించారని పేర్కొన్నారు. ఆ జీవో ద్వారా పట్టణంలోని వివిధ వార్డ్ ల్లో అభివృద్ధి పనులను గుర్తించడం, గుర్తించిన పనులకు టెండర్లు వేయడం జరిగిందని తెలిపారు. తీరా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత టెండర్లు అయిన పనులను అగ్రిమెంట్ కాకుండా నిలిపి వేయడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ అయిన పనులను కాకుండా చేయడం ద్వారా అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి పేరు రాకుండా చేయడంలో కాంగ్రెస్ నాయకులు విజయం సాధించారని విమర్శించారు. తీరా మున్సిపల్ ఎన్నికలు వస్తున్న తరుణంలో అప్పుడు అగ్రిమెంట్ కాకుండా అడ్డుకున్న పనులకు తిరిగి అగ్రిమెంట్ చేసి పట్టణం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నట్టు డ్రామాకు తెరలేపడం జరిగిందని విమర్శించారు. ఇదే కాకుండా సెంట్రల్ గవర్నమెంట్ అమృత్ 2.0 స్కీం ద్వారా పట్టణంలో నీటి ఏద్దడి నివారణకు కాలేజీ వెనుక 11లక్షల కెపాసిటీ నీటి ట్యాంకు, నర్సరీలో ఐదు లక్షల నిలువ గల నీటి ట్యాంకులు నిర్మించి అందులోకి పైప్ లైన్ ద్వారా నీటిని నింపి సరఫరా చేసేందుకు పైప్ లైన్ నిర్మాణం కోసం ఆర్గుల్ సంప్ నుండి ప్రత్యేక పైప్ లైన్ నిర్మాణం కోసం అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రూ.25 కోట్లు మంజూరు చేయించడం, టెండర్ ప్రక్రియ పూర్తయిన సంగతి గుర్తు చేశారు. ఆ పనులను కూడ కొత్తగా మంజూ రు చేసినట్టు చెప్పుకుంటూ శంకుస్థాపన చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.

బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసిన పనులకు పేర్లు మార్చి తిరిగి శంకుస్థాపనలు చేయడం ద్వారా ప్రజల్లో ప్రశాంత్ రెడ్డి పై ఉన్న అభిమానం తుడిచి వేయలేరన్నారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రశాంత్ రెడ్డి మంజూరు చేయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసిన పనులకు కాకుండా అదనపు నిధులు సాధించి పట్టణం అభివృద్ధి కోసం పాటు పడాలని సవాల్ విసిరారు. టెండర్ ప్రక్రియ పూర్తి అయిన రూ.10కోట్ల అభివృద్ధి పనులతో పాటు రూ.25 కోట్ల అభివృద్ధి పనుల్లో మిగిలిన కోటి 50 లక్షల కళ్యాణ మండపం నిధులు మొత్తం 11.50 కోట్లతో పనులు చేస్తున్నామని, తిరిగి శంకుస్థాపన చేయించడం సిగ్గుచేటని విమర్శించారు.

# తెలంగాణకు పట్టిన పెద్ద శని మాజీ సిఎం కెసిఆర్ కుటుంభం: కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు జాగ్రత్తగా మాట్లాడాలని.. దిగజారి కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. మాజీ సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరికాదని అన్నారు. బండి సంజయ్ం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కెసిఆర్ అని.. తెలంగాణకు పట్టిన పెద్ద శని మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం అని విమర్శించారు. శని కాబట్టే కెసిఆర్ ను ప్రజలు ఫామ్ హౌస్ కు పరిమితం చేశారని, సిఎం రేవంత్ రెడ్డి తిట్టడం వెనుక.. కెసిఆర్ కు సానుభూతి పెంచే కుట్ర ఉందని బండి తెలియజేశారు. తెలంగాణలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల ఆస్తులు కూడబెట్టకుంటున్నారని, ఇద్దరు మంత్రులపై కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందని పేర్కొన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని బండి సంజయ్ హెచ్చరించారు.

# కేరళలోని ప్రైవేట్ పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకల నిర్వహణపై ఆరెస్సెస్ అనుబంధ సంస్థలు బెదిరింపులు

### - రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర ఆగ్రహం



తిరువనంతపురం డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేరళలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకల నిర్వహణకు సంబంధించి ఆరెస్సెస్ అనుబంధ సంస్థలు బెదిరింపులకు పాల్పడుతున్నాయన్న వార్తలపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ వంటి లౌకిక రాష్ట్రంలో ఇలాంటి మతవిద్వేషపూరిత చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఆరెస్సెస్ శ్రేణుల ఒత్తిడికి తలొగ్గి క్రిస్మస్ వేడుకలను రద్దు చేశాయని, విద్యార్థుల నుంచి సేకరించిన చందాలను తిరిగి ఇచ్చేసినట్లు ప్రభుత్వానికి నివేదికలు అందాయి. ఈ ఘటనలపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని కేరళ ప్రభుత్వాని ఆదేశిస్తున్నాను. మత వివక్షను ప్రోత్సహించే స్కూల్ మేనేజ్మెంట్లపై, వేడుకలను అడ్డుకొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాయడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. భారతదేశపు భిన్నత్వంలో ఏకత్వాన్ని, ప్రజల మధ్య ఉన్న సామరస్య పూర్వక సహజీవనాన్ని సంఘ్ పరివార్ వ్యతిరేకిస్తోంది అని ముఖ్యమంత్రి పినరయి ధ్వజమెత్తారు.కేరళ విద్యాశాఖ మంత్రి వి. శివన్ కుట్టి కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ.. పాఠశాలలను మతతత్వ ప్రయోగశాలలుగా మార్చనివ్వబోమని స్పష్టం చేశారు. కేరళలో ఓణం, క్రిస్మస్, ఈద్ వంటి పండుగలను అందరూ కలిసి జరుపుకొనే సంస్కృతి ఉందని, దానిని దెబ్బతీసే పనులు ఇక్కడ సాగనివ్వబోమని ఆయన హెచ్చరించారు. పాల్క్కాడ్లో ఇటీవల జరిగిన కరోల్ బృందాల మీద దాడులను కూడా ప్రస్తావిస్తూ మత సామరస్యాన్ని దెబ్బతీసే శక్తులపై రాజీలేని పోరాటం చేస్తామని కేరళ ప్రభుత్వం స్పష్టం చేసింది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.